నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | జనవరి 14 2024 | www.navatelangana.com

పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిట్యాలటౌన్

పీఆర్‌టీయూటీఎస్ క్యాలెండర్‌ను శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేములవీరేశం వారి నివాసంలో ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధ కృష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రెబల్లె శరత్, బండ విజయకుమార్, శాలిగౌరారం మండల శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గరిశే అంజయ్య పంతంగి కరుణాకర్‌గౌడ్, పోశం లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ దేశబోయన మల్లమ్మ పాపయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకొనుటకు ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఇటీవల మరణించిన ఆరూరి నరసింహ, అంశల లక్ష్మమ్మ దశదినకర్మకు హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంతటి పారిజాత నరసింహగౌడ్, అరూరి నరసింహ, అంశాల లక్ష్మమ్మ కుటుంబాలకు చేరో రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





పల్లెకు.. పండుగొచ్చె...

● నేడు భోగభాగ్యాల భోగి

నేడు భోగభాగ్యాల భోగి రేపు సంక్రాంతి, ఎల్లుండి కనుమ పల్లెకు పండుగొచ్చింది. సంబురాలు పూయించే సంక్రాంతి వచ్చింది. వాకిళ్లకు 'వర్ణ'కాంతులను, ఇంటిల్లిపాదికీ సకల సౌభాగ్యాలను మోసుకొచ్చింది. గంగిరెద్దుల విన్యాసాలు.. హరిదాసుల కీర్తనలు.. ముత్యాల ముగ్గులు.. పతంగుల ఆటలు.. ఇళ్లకు చేరే బంధువులు.. అన్నింటికీ మించి రైతన్న ఇళ్లకు చేరే పంట సిరులతో ఊరూవాడా సందడి నెలకొన్నది. ఎక్కడెక్కడి నుంచో చేరిన కొడుకులు బిడ్డలు, పిల్లాపాపలతో ఇల్లిల్లూ కళకళలాడుతున్నది. నేడు భోగి, రేపు మకర సంక్రాంతి, ఎల్లుండి 'కనుమ'ను కన్నుల పండువగా జరుపుకునేందుకు ప్రతి ఇల్లూ ముస్తాబైంది.

నవతెలంగాణ-నల్గొండటౌన్

సంక్రాంతి మొదటి రోజు భోగిపండుగ. పండుగరోజు వీధుల్లో భోగిమంటలు వేసి, ఇంట్లోని పాత వస్తువులను ఆహుతి చేస్తారు. మరుసటి రోజు నుంచి కొత్త వస్తువులు ఉపయోగించడం ఆనవాయితీ. భోగి రోజున తెల్లవారుజామున పిల్లలకు తలస్నానం చేయించి రేగుపండ్లు, చెరుకు ముక్కలు, అక్షింతలు కలిపి వారి తలలపై పోయడం ద్వారా దృష్టి దోషం తొలగిపోతుందని పెద్దలు నమ్ముతారు. పెద్దలచేత భోగిపండ్లను పోయించడం వల్ల చిన్నారుల ఆయుష్షు పెరుగుతుందని ప్రతీతి. మహిళలు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో నింపి, వాటి మధ్య ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెడుతారు.



వాటిపై గరక పోసలు ఉంచి, చుట్టూ నవధాన్యాలు, పళ్ల పోస్తారు.

సంబురాల సంక్రాంతి

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజును మకర సంక్రాంతి అంటారు. ఈ రోజుతో ధనుర్మాసం పూర్తవుతుంది. సూర్యుడు దక్షిణం వైపు నుంచి ఉత్తరం వైపు తిరుగుతాడు. దీనినే ఉత్తరాయణంగా చెబుతారు. సంక్రాంతిన పితృదేవతలకు తర్పణం విడుస్తారు. బ్రాహ్మణులకు బియ్యం, బెల్లంగుమ్మడికాయ దానం చేస్తారు. కొత్త బియ్యం, బెల్లంతో పాయసం చేసి సంక్రాంతి లక్ష్మికి నైవేద్యంగా పెడుతారు.

పిండి వంటల ఘుమఘుమలు

పల్లెల్లో దసరా తర్వాత ఈ పండుగకే పిండి వంటలు చేసుకుంటారు. ఈ సీజన్‌లో శరీరానికి వేడి అవసరం. సహజంగా శరీరంలో ఉష్ణోగ్రతను పెంచే ఆహారం నువ్వులు. ఈ నువ్వులతోనే రకరకాల పిండివంటలు చేస్తుంటారు. పండుగకు వారం పది రోజుల ముందు నుంచే బియ్యం పిండి, నువ్వులతో చేసే సకినాలు, బియ్యం పిండి, పల్లీలతో చేసే గారెలు, ఇంకా నువ్వులతో బెల్లం అరిసెలు కూడా చేసుకుంటారు. ఇప్పటికే ఈ ఇంటికెళ్లినా పిండి వంటల వాసనలే వస్తున్నాయి.

పశువుల పండుగ కనుమ...

సంక్రాంతి తర్వాత రోజు జరుపుకునే పండుగ కనుమ. ఈ పండుగను రైతులు ఘనంగా జరుపుకుంటారు. పశువులను అలంకరించి గోప్రదక్షిణం చేస్తారు. ఆ రకంగా వాటి రుణం తీర్చుకున్నట్లు భావిస్తారు. గ్రామ దేవతలకు నైవేద్యాలు పెడుతారు. ఎడ్లబండ్లతో ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తారు.

ఓటు వజ్రాయుధం

● అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటు నమోదు కార్యక్రమాన్ని జరిగే తీరును తహసీల్దార్ పద్మ రెవిన్యూ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. 21 సంవత్సరాలు నిండిన వారు ఇప్పటికీ ఓటు నమోదును చేసుకోకుంటే వారు కచ్చితంగా ధ్రువీకరణ ప త్రంతోపాటు ఫామ్ 6 జత చేయాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో ఉన్న యువతీ యువకులకు ఓటు హక్కు వినియోగంపై చైతన్య పర్చాలన్నారు .ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు భూ వివాదాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-నల్గొండటౌన్

భూ సంబంధిత వివాదాల కేసులలో ఎదురయ్యే సమస్యలకు న్యాయ పరమైన అంశాలపైన పోలీసులకు అవగాహనా సదస్సు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్.పి చందనా దీప్తి అధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు సీనియర్ లా ఫ్యాకల్టీ న్యాయవాది ఏపూరి రాములు హాజరయ్యారు. భూవివాదాల సంబంధిత కేసులలో చట్టపరంగా దర్యాప్తులో అనుసరించవలసిన విధానం, భూసంబంధిత సమస్యలు ఎదురైతే పరిమితి లోపు చేయవలసిన, చేయకూడని చట్టపరమైన అంశాలు, దస్తావేజులు అగ్రిమెంట్ల వివరాలు, రెవిన్యూ చట్టాలు, పోలీస్ పరిధిలో సివిల్ విషయాలలో తీసుకోవలసిన చర్యల పై ఒక రోజు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి, మిర్యాలగూడ వెంకటగిరి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డి.సి.అర్.బి డిఎస్పీ సైదా, సిఐలు, యస్.ఐలు పాల్గొన్నారు.

తారతమ్యం లేని సమాజ నిర్మాణం కోసమే సీపీఐ(ఎం) పనిచేస్తుంది

● సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి. సలీం



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

సమాజంలో పేద, ధనిక తారతమ్యం లేని సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా సీపీఐ(ఎం) పనిచేస్తుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎండి. సలీం అన్నారు. శనివారం 11వ వార్డు కతాలగుడం కమ్యూనిటీ హాల్ దగ్గర సీనియర్ నాయకులు పజ్జురి నరసింహ జ్ఞాపకార్థం ఆ పార్టీ 11వ వార్డు శాఖ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ వ్యవసాయం ఆధారితంగా పంటలు ఇంటికొచ్చి రైతు ఆనందంగా జరుపుకునే పండుగ అని ఆ సందర్భంగా అందరూ కలిసి రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి జరుపుకుంటారన్నారు. రంగురంగుల రంగవల్లుల్లాగా ప్రజల జీవితాలు కూడా ఆనందంగా సంతోషంగా కొనసాగాలని ఆశించారు. జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ ప్రజలందరూ పండుగల సందర్భంగా పేద, ధనిక తారతమ్యాలు మరిచి కుల మతాలకతీతంగా అందరూ కలిసి ఉండాలని కోరారు. కతాల గూడెంలో నీటి సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందని నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు.. మొదటి బహుమతి ధరణికోట ఆమని, రెండవ బహుమతి గుండె దుర్గా ప్రసన్న, మూడవ బహుమతి రేవల్లి కావేరి లు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు తుమ్మల పద్మ, పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, భూతం అరుణ ,11 వ వార్డు శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, కమిటీ సభ్యులు దండెంపల్లి మారయ్య, యాదయ్య, జానమ్మ, పజ్జురి నరసింహ కుటుంబ సభ్యులు పజ్జురు యాదయ్య, పనస యాదయ్య, అంగన్వాడీ టీచర్ రమాదేవి, అర్పి. మమత, వార్డు మహిళలు పామనగుండ్ల కళావతి, షాహిన్, ధనమ్మ, లింగమ్మ, సంధ్య పాల్గొన్నారు.

భర్త అప్పులకు భార్య బలి

● ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య
● తోపు చర్లలో అమ్ములుకున్న విషాదఛాయలు




నవతెలంగాణ-నల్గొండటౌన్

కుటుంబాన్ని పోషించాల్సిన భర్త ఆన్‌లైన్ బెట్టింగ్‌తో అప్పులపాలు కావడంతో భార్య మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. దీంతో శనివారం ఆ గ్రామంలో విషాద ఛాయలు అమ్ములుకున్నాయి. వివరాల్లోకి వెళితే... మాడుగుల పల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన సుంకంమద్ది సుధాకర్ రెడ్డికి ఇద్దరు కుమార్తెలు చిన్న కుమార్తె అయిన శిరీషను 15ఏండ్ల క్రితం హైదరాబాద్ కు చెందిన జాన్ రెడ్డికి ఇచ్చి వివాహం జరిపారు. వీరికి ఇద్దరు ఇద్దరు పిల్లలు ఉన్నారు. బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి హైదరాబాదులోని మన్సూరాబాద్‌లో స్వగృహ ఫుడ్ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో జాన్ రెడ్డి సులభంగా డబ్బు.. సంపాదించాలని ఆలోచనతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి అప్పుల్లో కూరుకుపోయాడు. ఈ విషయంపై భార్య ఎంత చెప్పినా వినక పోవడంతో విసుగు చెందిన ఆయన భార్య శిరీష శుక్రవారం ఇంట్లో భర్త లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.ఘటనాస్థలానికి చేరుకున్న ఎల్బీనగర్ పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుఎస్సై లింగారెడ్డి తెలిపారు.

పూర్తయిన శిరీష అంత్యక్రియలు

భర్త చేసిన అప్పులు భరించలేక హైదరాబాదులో ఆత్మహత్య చేసుకున్న శిరీష అంత్యక్రియలు ఆమె స్వగ్రామమైన తోపుచర్లలో శనివారం పూర్తయ్యాయి. మృతి చెందిన శిరీషకు ఓ బాబు, కుమార్తె ఉన్నారు. వారిద్దరు కన్నతల్లికి దూరమవ్వడంతో వారిని చూసి గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపించారు.



పండుగలు సంస్కృతీ,సంప్రదాయాలకు ప్రతీకలు

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని ఇస్లాంపుర 47వ వార్డులో సంక్రాంతి పండుగ సందర్భంగా కౌన్సిలర్ గని ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహిస్తారని, 3 రోజులపాటు జరుపుకునే సంక్రాంతి వేడుకలను ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మొదటి విజేతకు 5తులాల వెండి, రెండవ బహుమతి కతులాల వెండి, మూడవ బహుమతి పట్టుచీరను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, జావిద్, ఆలగడప యాదగిరి, షేక్ అహ్మద్, పాషా, అఫ్రజ్, హేజ్, అరుణ్, కలీం, ముజిబ్, హమీద్, ఫెరోజ్‌ఖాన్, రహీం, అశోక్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధికార ప్రతినిధిని కలిసిన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రానికి శనివారం వచ్చిన టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు కలిశారు. తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిరందాసు సంతోష్ కుమార్, టిసిఅర్పిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపాటి ప్రవీణ్, కట్టెల యాదయ్య, ఎస్ఓ హమీద్, చొడోజు శ్రీధర్,కొంపెల్లి రమేష్ ,శ్రీను, అజీమ్,సంధ్యారాణి , ప్రమిళ ,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు యువతలో స్నేహాన్ని పెంపొందిస్తాయి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

క్రీడలు, ముగ్గుల పోటీలు యువతీ యువకులలో ఐక్యతను, స్నేహాన్ని పెంచుతాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నాడు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎంపీటీసీ, మెంబర్ దేశబోయిన స్వరూప, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మలతో కలిసి ప్రారంభించారు. ముగ్గుల పోటీలు విద్యార్థులు, మహిళలలో నిస్సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. ఆనవాయితీగా సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, చెస్, క్యారం వంటి క్రీడాపోటీలు నిర్వహించే యువజన, విద్యార్థి సంఘాల నాయకులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల జెండాను ఎంపీటీసి మెంబర్ స్వరూప, డివైఎఫ్ఐ జెండాను ఆసంఘ నాయకులు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెలికంటి నర్సింహా, నాతి వెంకట్రామయ్య, పంది నరేష్, నర్సింహా ,గోలి సాయికిరణ్, మామిడి రాములు, రాంరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో నేడు ముగ్గుల పోటీలు

సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాలలో ఈనెల 14 బోగి రోజు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తెలిపారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ చిట్యాల మండల కమిటీల ఆధ్వర్యంలో జరిపే ఈ పోటీలు పట్టణ కేంద్రంలోని బొడ్రాయి బజార్ (శివాజీ నగర్)లో జరుగుతాయని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు ఉంటాయి. కాబట్టి అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని చాకలి శేరిపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు జినుకుంట్ల వెంకటయ్య పది రోజుల కింద ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి కిందపడి మృతి చెందాడు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీనేనావత్ బాలునాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మృతుని భార్యకు రూ.10వేల ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లమ్మ జంగయ్యగౌడ్, మండలఅధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి మాజీ జెడ్పీటీసీ జటావత్ హరినాయక్, నరసింహారెడ్డి, కేశవాణి వెంకటేష్‌గౌడ్, బలవను బుచ్చయ్య గౌడ్, జనుకుంట్ల భాష సత్యనారాయణ, మాజీ ఎంపీపీ రవి నాయక్, సాయిరెడ్డిగూడెం సర్పంచ్ కేశవోని రవీందర్‌గౌడ్, మద్దెల కొండల గౌడ్, కేశవోని శివ, బూడిద వెంకటయ్య, షేక్ ఆసిఫ్ బాబా పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యశాఖ పై నిర్వహించిన సమీక్షాసమావేశానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మట్టం భాగ్యమ్మ,జంపాల వసంత,మంజుల, ఏర్పుల పద్మ, పల్లె కౌసల్య,నాగమణి పొనుగోటి సునీత,అలివేలుమంగ,జాజాల అనిత తదితరులు ఉన్నారు.

విద్యుత్ లైన్ల కు దూరంగా పతంగులు ఎగర వేయాలి

నవతెలంగాణ-చండూరు

చండూర్ మున్సిపల్ పట్టణంలో, విద్యుత్ లైన్లకు దూరంగా, బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగరవేయాలని టౌన్ లైన్మెన్ యండి షరీఫ్‌పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్‌లైన్ల వద్ద పతంగులు ఎగరవేస్తే వాటిపై పడి ప్రమాదాలు, విద్యుత్ అంతరాయాలు కలిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సంప్రదాయాలకు నిలయం సంక్రాంతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలుగువారి సాంప్రదాయాలకు నిలయం సంక్రాంతి పండుగ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో సత్రం బడి ఆవరణలో హై స్కూల్ రోడ్ లో వేరువేరుగా మహిళలకు సంక్రాంతి రంగవల్లిక పోటీలు నిర్వహించారు. విజేత లకు ఆమె బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గుల పోటిల ద్వారా కొత్త తరానికి ముగ్గుల పై ఆసక్తిని కలిగించవచ్చున్నారు.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. వారిలో ఆత్మవిశ్వాసాని పెంపొందించేందుకు ముగ్గుల పోటీలు అన్ని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా మహిళాపక్షపాతి అని.. మహిళల పేరు మీద ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు మహిళలకు ఆర్థిక స్వావలంబన కలిగిస్తే.. కుటుంబాలను బాగుంటాయన్న దూరదృష్టి తో ఆలోచించి వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ..ఈ కార్యక్రమంలో రాధారపు బిక్షపతి విజయలక్ష్మి,, సర్పంచ్ స్రవంతి మాజీ సర్పంచ్ లు పుల్లెంల అచ్చా లు గౌడ్, దూదిమెట్ల సత్తయ్య, నాయకులు సట్టు. సత్తయ్య.. బోడ శంకర్ ,సిలువేరు హేమలత గిరి , జేరిపోతుల భారత్ గౌడ్, మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్ , జిల్లా మహేష్ మంద స్వామి , గాని బకరం జానీ , సర్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కోసం అత్యధిక నిధులు కేటాయించాలని శనివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ రోడ్ల ,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి కోరారు. హైదరబాద్ వారి నివాసంలో మంత్రితో మాట్లాడుతూ నియోజకవర్గ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.





ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలోని ఇందుర్తి గ్రామంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎంతో ప్రావీణ్యత కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారిని గుర్తించి శిక్షణ ఇప్పిస్తే వారి ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి,దేశానికి పేరు ప్రఖ్యాతలు తెస్తారని తెలిపారు.క్రీడల వలన మానసికఉల్లాసం కలుగుతుందని విద్యతో పాటు యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు.భగత్‌సింగ్,రాజ్ గురు, చేగువేరాను ఆదర్శంగా తీసుకొని అభ్యుదయం వైపు యువత నడవాలని సూచించారు.అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య,సర్పంచ్ జంగిలి ప్రసన్న రవి,గిరి విష్ణు,బద్రి,ఐతగోని నరసింహ,ఎండి.హుస్సేన్,మహేశ్వరం గణేష్, ఏర్పుల శివనందిని,పగిళ్ల శ్రీను,గిరి కరుణ్, పవన్,చారి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల నమోదు పూర్తి :కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో డిసెంబర్.28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను నూటికి నూరు శాతం డేటా ఎంట్రీ చేయడం జరిగిందని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నిబద్ధతతో విధులు నిర్వహించిన ప్రత్యేక అధికారులు, జిల్లా, మండల స్థాయి అధికారులకు అభినందనలు తెలిపారు సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసారు. జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు.భోగి, కనుమ (సంక్రాంతి) పండుగలను సంస్కృతి సంప్రదాయాలతో కుటుంబ సభ్యుల నడుమ జరుపుకొను ఈ సంక్రాంతి మీ జీవితంలో నూతన వెలుగుల సంతోషాలను నింపాలని కోరుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని యాతవాకిలలో శనివారం సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ కోలాహలం లక్ష్మీనర్సింహారాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాలని, పండుగ సందర్భంగా గ్రామానికి వచ్చిన యువక కలిసిమెలిసి జీవించేందుకు,స్నేహాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కోలాహలం కృష్ణంరాజు,మచ్చ వెంకటేశ్వర్లు, ఎల్లావుల నాగయాదవ్, కుర్రి కాశయ్య తదితరులు పాల్గొన్నారు

ముగ్గులు సంస్కృతీ,సంప్రదాయాలకు ప్రతీకలు

- మహిళలు అన్ని రంగాల్లో చైతన్య వంతులుగా తయారవ్వాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



ముగ్గులు సంస్కృతీ,సంప్రదాయాలకు ప్రతీకలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.సీపీఐ(ఎం), ఐద్వాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక కుమ్మరి బజార్ లోని పార్టీ జిల్లా కార్యాలయం ముందు రెడ్డిపల్లి వీరన్న జ్ఞాపకార్థం నిర్వహించిన సంక్రాంతి ముగ్గులపోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో చైతన్యవంతులుగా మారాలన్నారు. మహిళాచైతన్యంతో పాలకుల అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలన్నారు. మహిళలపై దాడులు హత్యలు జరుగుతున్న ప్రభుత్వాలు అరికట్టడం లేదని విమర్శించారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ హాయంలో మహిళలపై దాడులు మరింతగా పెరిగాయన్నారు. దేశంలో మహిళా రెజ్లర్లకు రక్షణ లేకపోవడం దుర్మార్గమన్నారు.బిల్కిస్‌బానో అత్యాచార ఘటనలో దోషులను విడుదల చేయడం సరికాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమన్నారు. మహిళల హక్కులు చట్టాలు అమలు కోసం జరిగే పోరాటాల్లో పాల్గొని మహిళల శక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న ,చినపంగి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, చింతపల్లి ఏఈఓ సోమపంగు అరుణ, సంధ్య, మహిళలు రెడ్డిపల్లి ఉదయమ్మ,ఇందిర, దేవలక్ష్మి, మమత, స్వాతి, శ్రీలత, లలిత లక్ష్మి, భవాని, స్వప్నకుమారి, గౌతమి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి వాసుదేవరావు సేవలు మరువలేనివి

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్



కొండపల్లి వాసుదేవరావు సేవలు మరువలేనివి అని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు.శనివారం పట్టణానికి చెందిన మాజీ జిల్లా పంచాయతీ ఆఫీసర్ కొండపల్లి వాసుదేవరావు వర్థంతి కార్యక్రమంలో ఆమె ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.జిల్లా పంచాయతీ ఆఫీసర్‌గా ఎన్నో సేవలందించారన్నారు.కాంగ్రెస్‌లో ఒక కార్యకర్తగా,నాయకునిగా పార్టీకి ఎన్నో సేవలందించారన్నారు.ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్ర మంలో కుటుంబసభ్యులు కొండపల్లి ప్రసన్న, సంతోష్‌కుమార్, భార్య సావిత్రి,కూతురు స్వప్న, శ్రీకాంత్,నూనె సులోచన, కనగాల వెంకటరామయ్య, నారపరాజు, సుగుణాకర్, అంబటికర శ్రీనివాస్, ఎస్‌కే.షమీ, పోరళ్ళ ఉమా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సంపేట రవి గౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం

- ఉత్కంఠానికి తెర
- ఊపిరిపీల్చుకున్న పోలీసులు

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణపరిధిలోని కొమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ ఎన్నికలో మాజీ సర్పంచ్ సంపేట రవిగౌడ్ ఆధ్వర్యంలో శనివారం భారీ విజయం సాధించింది. కోమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ చైర్మెన్ ఎన్నిక నిర్వహించారు.రెండు రోజులుగా గ్రామంలో ఉద్రిక్తత మధ్య ఎన్నికలు ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.ఎట్టకేలకు కాంగ్రెస్ పంతం లెక్కించుకుని ఎన్నికలు గెలిచింది.సొసైటీ చైర్మెన్‌గా దేవపంగు వెంకటి, వైస్‌చైర్మెన్‌గా దేవపంగు ముత్తయ్య, కార్యదర్శి వేమూల వీరబాబుగౌడ్ విజయం సాధించారు.వారి వెంట మాజీ అధ్యక్షులు పసుపులేటి రామారావు, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ సంపేట ఉపేందర్, డైరెక్టర్లు కామల్ల వెంకమ్మ, సోందుబి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వాహనాలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

- భవిష్యత్ అంతా విద్యుత్ వాహనాలదే
- విద్యుత్ వాహనాలు పర్యావరణహితం
- మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యుత్‌తో నడిచే వాహనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 18 ఏండ్లు దాటిన ఆడపిల్లలు విద్యను అభ్యసించడానికి ఉచితంగా విద్యుత్ వాహనాలను అందించే అంశం పరిశీలనలో ఉందని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక టీవీఎస్ షోరూమ్‌లో టీవీఎస్ టు వీలర్ ఐ క్యూబ్ విద్యుత్ వాహనాలను సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్‌తో కలిసి ఆయన లాంచనంగా ప్రారంభించి మాట్లాడారు.రానున్న భవిష్యత్ అంతా విద్యుత్‌తో నడిచే వాహనాలదేనన్నారు. ఎలక్ట్రిక్ బైక్‌ల వలన పర్యావరణానికి ఇబ్బంది ఉండదన్నారు.విద్యుత్‌తో నడిచే వాహనాలు వాడడం వలన ఆర్థికంగా ఎదుగుదల ఉంటుందన్నారు.పెట్రోల్, డీజిల్ ఖర్చులు తప్పుతాయని చెప్పారు. టీవీఎస్ ఎలక్ట్రికల్ బైక్ మూడు గంటలు చార్జింగ్ చేస్తే 100 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని అంటే కిలోమీటర్‌కు పది పైసలు మాత్రమే పడుతుందని పేర్కొన్నారు. తద్వారా విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారు త్వరగా ఆర్థికంగా పొదుపు జరిగే అభివృద్ధి చెందుతారని వివరించారు.విద్యుత్‌తో నడిచే వాహనాలు కాలుష్యాన్ని వెదజల్లవని, అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పించి విద్యుత్ వాహనాలను విరివిగా కొనేలా ప్రోత్సాహకాలు ఇస్తున్నారని తెలిపారు.ఎలక్ట్రిక్ బైక్‌ల వలన ప్రమాదాలు కూడా జరగవని వెల్లడించారు. పర్యావరణం హితంతో పాటు కాలుష్య నివారణ, ముఖ్యంగా శబ్దకాలుష్యం కూడా ఉండదన్నారు. ఇతర బైకుల లాగానే విద్యుత్ తో నడిచే బైకులు కూడా దృఢత్వం, మన్నికతో తయారు చేస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఎలక్ట్రికల్ బైక్‌లకు ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, పట్టణ, మండల కేంద్రాల్లో టీవీఎస్ వారు మరిన్ని షోరూములు పెట్టి వ్యాపారాన్ని విస్తరించాలని, దీని ద్వారా అనేకమందికి ఉపాధి కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, ఆర్థికంగా ఆదా చేసుకోవడానికి ప్రమాద రహితంగా జీవించడానికి విద్యుత్‌తో నడిచే టీవీఎస్ టూవీలర్లను ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్ అసోసియేషన్స్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నర్సయ్య,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పులవేణారెడ్డి, పోతుభాస్కర్,షోరూం అధినేత కర్నాటి నాగేశ్వరరావు,నాయకులు మొరిశెట్టి వెంకటేశ్వర్లు, కక్కిరేణిచంద్రశేఖర్,మీలా వంశీ,రాచకొండ శ్రీనివాస్, వీర్లపాటి వెంకటరమణ, బచ్చు పురుషోత్తం,షో రూం సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాపాలనలో అందరికి సమన్యాయం

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజాపాలనలో అందరికి సమన్యాయం ఉంటుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామీణ క్రీడలు, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సంక్రాంతి సంబరాల కన్వీనర్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. మొదటగా గ్రామంలో ఉన్న మహాత్మగాంధీ, వంగవీటి రంగ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ లింగగిరి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం, ప్రతియేటా ఆనవాయితీ అని ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం సంక్రాంతి పండుగకు గ్రామీణ క్రీడలతో పాటు రక్తదాన శిభిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కుల, మతాలకతీతంగా నిర్వహించే ఈ క్రీడల్లో ప్రతి ఒక్కరూ పాల్గొన్ని విజయవంతం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రజలందరికి సమన్యాయ పాలన ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిరంతరం కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు చలమల రాఘవయ్య, ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మీ, మాజీ జెడ్పీటీసీ హఫీజా, మాజీ ఎంపీటీసీ మర్రి లక్ష్మమ్మ, ఆర్ఎంపీ చాంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు, సతీష్, మునీర్, హాథీప్, సలాం పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా ప్రజలు బోగి, మకర కనుమ (సంక్రాతి) పండుగలను కుటుంబ సమేతంగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కనుల పండుగగా కఅవైగళ్ ఉత్సవం

నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణపరిధిలోని తమ్మర బండపాలెం గ్రామంలో స్వయంవ్యక్తముగా వేంచేసియున్న శ్రీ దేవల్‌బాలాజీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు వారి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో నిర్వహింప బడుచున్న ధనుర్మాసం తిరుప్పావై ప్రవచనాలు దివ్యంగా సాగుచున్న నేపథ్యంలో శనివారం 9 గంటలకు 28వ పాశురమైన "కఅవైగళ్"పాశురార్ధవివరణ,తాత్పర్యము,ప్రాశస్త్యం గురించి చాలా వైభవంగా ప్రవచనం శనివారం నిర్వహించారు. ఆ తరువాత 10 గంటల నుండి 12 గంటల వరకు శ్రీవారి శ్రవణ నక్షత్ర యుక్తమాస కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగినది.అనంతం మహానివేదన,మంగళాశాసనం తీర్థ ప్రసాద వినియోగం,పీటల మీద కూర్చున్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగినది.ఈ కార్యక్రమంలో అర్చకులు, చైర్మెన్ ముదుంబై వేణుగోపాలాచార్యులు,వారి కుమారులు ముదుంబై నారాయణాచార్యులు, స్థానాచార్యులు,మాస కల్యాణ నిర్వాహకులు తిరుప్పావై ప్రవచనకర్తలు , శ్రీమాన్ ముదుంబై లక్షణాచార్యులు, ముదుంబై శ్రీనివాసాచార్యులు, ముదుంబై రామలక్ష్మణాచార్యులు,దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి టివి చలపతి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న బాలిక మృతి

నవతెలంగాణ-అర్వపల్లి



తల్లి మందలించిందని మనస్థాపంతో బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది.ఎస్సై అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లంపల్లి గ్రామానికి చెందిన చింతల యాదయ్య కూతురైన పూజిత(17). ఇంటర్ ప్రథమసంవత్సరంచదువుచున్నది. మధ్యాహ్నం తన తల్లి మందలించిందని మనస్థాపానికి లోనై ఇంట్లో ఉన్న పురుగుల మందును తాగింది.ఇది గమనించిన ఆమెను కుటుంబీకులు చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ప్రయివేట్‌ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో హైదరాబాదులోని గాంధీ ఆస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది.మృతురాలి సోదరి అయిన లావణ్య .ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఊసే లేదు

నవతెలంగాణ-గరిడేపల్లి

బీజేపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఊసే లేదని కేవలం కుల మత రాజకీయాలు చేస్తూ కాలాన్ని ఏళ్ల దీస్తుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యస్‌కె యాకుబ్ అన్నారు శనివారం మండలపరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం నంద్యాల పిచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఎనిమిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి ఉన్న పరిశ్రమలు మూసివేస్తూ పారిశ్రామికలువేత్తలకు పరిశ్రమలను అప్పజెబుతుందన్నారు.మూడోసారి అధికారంలోకి రావడం కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తుందని విమర్శించారు.దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ఎవరు చూసినా వామపక్షాలు బలమైన ఉద్యమాలు చేసి వాటిని వెనక్కు కొట్టే సత్తా ఎర్రజెండాకు ఉందన్నారు. దేశంలో వామపక్షాలు బలహీనంగా ఉండడం మూలాన మతోన్మాదులు రాజ్యమేలుతున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో కృష్ణారెడ్డి,వీరారెడ్డి, చింతల సీతారాములు, పందిరి వీరారెడ్డి,సంద్రబాలయ్య, ఠాగూర్, నంద్యాలపిచ్చిరెడ్డి, రాంబాబు, కుసుమ భిక్షంరెడ్డి పాల్గొన్నారు.



మన సంస్కృతీ,సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

సంక్రాంతి అనగానే గుర్తొచ్చేది మహిళలు వేసే రంగురంగుల ముగ్గులు అని,తెలుగు సంస్కృతీని,గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించేలా సంక్రాంతి సంబురాలు నిర్వహిస్తామని మ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు యువతకు నిర్వహించిన ముగ్గుల పోటీల బహుమతి ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కుటుంబీకులు పండుగ చేతికి వచ్చిన తర్వాత చేసే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు.ముఖ్యంగా పండుగ మూడు రోజులు భోగి మొదలు కనుమదాక రోజు తీరొక్క ముగ్గులతో వాకిళ్లను అలంకరిస్తారని తెలిపారు.ఈ పండుగ సందర్భంగా వేసే ముగ్గులకు చాలా ప్రాధాన్యం ఉంటుందన్నారు.ఈ ముగ్గులు తెలుగు ప్రజల సంస్కృతి ,సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలలో ప్రతిభ కనపరిచిన పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కొండ నాగరాజు , ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి సత్య నారాయణ,పాలవరపుసంతోష్, గౌరవ అధ్యక్షులు ఈగ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఈగనాగన్న, కోశాధికారి వెంకన్న, మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళ, కేదారిదయాకర్ ఓరుగంటి సుభాష్, మిట్టగడుపుల ఆనోక్,రేట్నేని శ్రీనివాస్,మడ్డి కృష్ణమూర్తి,పీఈటీలు సుభాషిని కృష్ణవేణి మహిళలు తదితరులు పాల్గొన్నారు.





'ప్లేస్కూల్ విద్య చిన్నారుల మానసికవికాసానికి దోహదం'

నవతెలంగాణ-సూర్యాపేట

చిన్నారి విద్యార్థులపై పుస్తకాల బరువును పెంచి విద్యను అందించడం ద్వారా వారిలో మానసిక ఎదుగుల లోపిస్తుందని,ప్లేస్కూల్ విద్య వల్ల మానసికంగా ఎదుగుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్ అన్నారు. శనివారం స్థానిక రైతుబజార్ సమీపంలో వాటర్ ట్యాంక్ ఎదురుగా హ్యాపీ మీడోస్ ప్లేస్కూల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పాఠశాలో అడుగుపెట్టిన చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించడం ద్వారా వారు మానసికంగా ఎదుగుతారని, ఉల్లాసంగా, ఉత్సాహంతో విద్యను అభ్యసిస్తారని పేర్కొన్నారు. విద్యాసంస్థల చైర్మెన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు ప్రకృతిని పరిచయం చేయడం, డిజిటల్ క్లాస్ రూం ల ద్వారా భోధన, ప్రత్యేకంగా శిక్షణ పొందిన టీచర్ల ద్వారా నాణ్యమైన విద్యను అందించడమే తమ పాఠశాల ప్రత్యేకత అన్నారు.భువనగిరిలో ఇప్పటికే తమ సంస్థ ద్వారా ఆరు బ్రాంచిలను నెలకొల్పామని, సూర్యాపేటలో మొదటి బ్రాంచ్ ఏర్పాటు చేశామన్నారు.తమ ప్లే స్కూల్ నందు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, చక్రహరి నాగరాజు, సందీప్, చల్లాలక్ష్మీకాంత్, బెలిదె శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బేతవోలు సొసైటీపై స్టే ఆర్డర్

నవతెలంగాణ-చిలుకూరు

మండలపరిధిలోని బేతవోలు ప్రాథమిక సహకార సంఘంపై కోర్టు స్టే ఇచ్చినదని ఆ సంఘం చైర్మెన్ భాష్యం సైదులు అన్నారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సహకార సంఘంలో అవినీతి జరిగినదని,చైర్మెన్, వైస్‌చైర్మెన్‌ను తొలగించాలని జిల్లా సహకార సంఘం అధికారి ఇచ్చిన ఉత్తర్వులపై హైదరాబాద్ కోపరేటివ్ టీము ట్రిబునల్ కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చినట్లుగా తెలిపారు సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని బ్యాంకు నియమ నిబంధనల ప్రకారమే పనిచేశామన్నారు.సంఘంలో కొంతమంది తనపై ఆరోపణలు చేస్తూ తీసేయాలని ఉద్దేశంతో చేశారన్నారు.కోర్టు తీర్పుతో చైర్మెన్,వైస్‌చైర్మెన్‌ను యథావిధిగా కొనసాగించాలని తెలిపారు.

ఏపూర్ గ్రామవాసికి కేంద్రప్రభుత్వ కొలువు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన రేసు రామస్వామి, వెంకటమ్మలకు నలుగురు సంతానం. రామనరసమ్మ, శ్రీనివాస్, సునీత, యాకస్వామి. వీరిది నిరుపేద కుటుంబం. రామనర్సమ్మకు అప్పటికే వివాహమవ్వగా, బాల్యంలోనే తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో మిగతా ముగ్గురు అనాథలయ్యారు. చేరదీసేవారు ఎవరూ లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఎంవీ.ఫౌండేషన్ వారు ప్రాథమిక విద్యాభ్యాసానికి సహకారం అందించి ప్రభుత్వ సంక్షేమహాస్టల్ చేర్చారు.సంక్షేమ హాస్టళ్లలో ఉంటూ పాఠశాల విద్య పూర్తి చేసినా, పై చదువులు భారమవ్వడంతో ఎలాగైనా తమ్ముడు, చెల్లెలును చదివించాలని శ్రీనివాస్ నిర్మాణ రంగ కార్మికునిగా మారారు.పెద్దల సలహాతో చెల్లెలు పెళ్లి చేసి, తమ్ముడు యాకస్వామిని చదివిస్తూ వచ్చారు. ఇదిలా ఉండగా రామనర్సమ్మ భర్త మద్యానికి బానిసై తరచూ వేధిస్తుండడంతో, భర్తతో వేగలేక కూతురితో సహా తను సోదరుడు శ్రీనివాస్ దగ్గరకే వచ్చి ఉంటుంది. గతేడాది రామనర్సమ్మ కాలికి శస్త్రచికిత్స చేసి కాలు తొలగించారు. కుటుంబ పోషణ తో పాటు సోదరి ఆస్పత్రి ఖర్చులు తదితరాలు నిర్మాణ రంగ కార్మికుడుగా పని చేస్తున్న శ్రీనివాస్ కు పెనుభారంగా మారాయి. అయినప్పటికీ ఎక్కడా వెరవకుండా సోదరుడు యాకస్వామి ఉన్నత చదువులకు సహకరిస్తూ వచ్చాడు.మరో వైపు యాకస్వామి ప్రభుత్వ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉంటూ బీకామ్, ఎంకామ్ పూర్తి చేశాడు.ఆ తర్వాత ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా బ్యాంక్ ఉద్యోగాలకు సన్నద్ధమవుతూ పలుమార్లు ఇంటర్వ్యూ వరకూ వెళ్లినా విజయం మాత్రం చేరువ కాలేదు.అయినా ఎప్పుడు నిరుత్సాహ పడకుండా స్వయం ప్రేరణతో కుటుంబానికి భారం కాకూడదని హోమ్ ట్యూషన్లు, ప్రయివేట్ క్లాస్‌లు చెప్తూ అర్హత ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నిస్తూ వచ్చారు. ఆ ప్రయత్నంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వ అణుశక్తి విభాగం 'బాబా అటామిక్ రిసెర్చ్ సెంటర్ 'వారి అప్పర్ డివిజన్ క్లర్క్ రెండు దశల నియామక పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నపుడు ఎన్నో అపజయాలు ఎదుర్కొన్నానని, పలుమార్లు ఆత్మహత్య ఆలోచనలు వచ్చేవని, ఆ సమయంలో తమ కుటుంబసమస్యలు, తన అన్న పడుతున్న కష్టాలు గుర్తుకు తెచ్చుకుని వదలకుండా సన్నద్ధత కొనసాగించానని యాకస్వామి చెప్పాడు.కష్టాలను ఎదుర్కోవడంలో తన సోదరుడు శ్రీనివాస్ తనకు రోల్ మోడల్ అని, ఎంవీఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ప్రొ,, శాంతాసిన్హా తమ లాంటి ఎందరో అనాథలకు తల్లి లాంటి వారు అని,ఎంవీ. ఫౌండేషన్ కో ఆర్డినేటర్ వెంకటేశం తమను తండ్రిలా ఆదరించారని వారికి ఎప్పుడూ తమ కుటుంబం రుణపడి ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా తన ఉద్యోగ ప్రయత్నాల్లో సహకరించిన టీచర్లకు,స్నేహితులకు యాకస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మికను, భక్తిభావాన్ని పొందించుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు.శనివారం మండలపరిధిలోని వెంకేపల్లిలోశ్రీ సీతారామాంజనేయ శ్రీ రామలింగేశ్వరస్వామి వార్ల విగ్రహం ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు కులాలకతీతంగా నిర్మించిన దేవాలయాలలో ఐక్యంగా పూజలు నిర్వహిస్తూ మానసికఉల్లాసంతో పాటు సోదర భావాన్ని పెంపొందించుకొని ఐక్యంగా జీవించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి సోమనర్సమ్మఎల్లయ్య,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ,నాయకులు తొనుకునూరి సైదులుగౌడ్, సైరెడ్డి సుధీర్‌రెడ్డి, సాదు రామకృష్ణారెడ్డి, పేర్ల గంగరాజు, పాల్వాయి నాగరాజు, గ్రామ ప్రజలు బత్తుల సాయిలుగౌడ్, జనార్ధన్‌గౌడ్, చిర్రా విజయ్, సైరెడ్డి వెంకట్‌రెడ్డి, చూడి మసూద్‌రెడ్డి, విజయ్ రెడ్డి, గిలకత్తుల రాముగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పదపదవే గాలిపటమా..

నవతెలంగాణ-బొమ్మలరామారం



జిల్లాలో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. విద్యా సంస్థలకు శుక్రవారం నుంచి విద్యా సంస్థలకు సెలవులు మొదలు కానుం డడంతో విద్యార్థులు గాలి పటాలు ఎగరవే సేందుకు ఆసక్తి చూపి స్తున్నారు. దీంతో వ్యాపారులు వివిధ రంగు ల్లోనే కాకుండా ఆకర్షణీయమైన రూపాల్లో గాలిపటాలను అమ్మడానికి సిద్ధం చేశారు. ఇక వీటిని ఎగరవేయడమే పిల్లల వంతు..!

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన మల్లేశం

నవతెలంగాణ-వలిగొండరూరల్



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో టేకుల సోమారానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త చేగురి మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ అభివృద్ధికోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామానికి వచ్చి గ్రామాభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి జంగయ్య, యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి చేగూరి బాలు ఉన్నారు.

యాదాద్రి దేవస్థానానికి భోగ్ సర్టిఫికెట్ అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్



యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జాతీయ సర్టిఫికేట్ భోగ్ - బ్లిస్ ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్ గుర్తింపు లభించిన సందర్భంగా ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్ రావు శనివారం ఆలయ అధికారులకు భోగ్ సర్టిఫికెట్ ను అందజేశారు. ఆయన యాదాద్రి దేవాలయంలో యాదాద్రి దేవాలయాన్ని సందర్శించి లడ్డూల కేంద్రాన్ని పరిశీలించారు. అంతకుముందు ఆహార భద్రత ప్రమాణాల ప్రాధికారిక సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్ రావు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చక బృందం స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

సర్టిఫికెట్ విశిష్టత....

దేశంలో 70 పైగా దేవాలయాలు ఈ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోగా తొలిసారిగా రాష్ట్రంలోని రెండు దేవాలయాలకు ఈ గుర్తింపు లభించింది. దేశంలో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని వంటి ప్రముఖ దేవాలయాలకు మాత్రమే ఇప్పటి వరకు ఈ గుర్తింపు రాగా, తెలంగాణలో రెండు దేవాలయాలకు రావడం విశేషం. కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం, యాదాద్రి, వర్గల్ దేవాలయాలు సందర్శించి, నైవేద్యం, అన్నప్రసాదాల నాణ్యత, కిచెన్ నిర్వహణ, ఆహారం తయారు చేసే విధానం, ఈ క్రమంలో పాటిస్తున్న శుచి, శుభ్రత అంశాలపై పరిశీలన చేసింది. ఫుడ్ సేఫ్టీ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకున్న కేంద్ర బృందం భోగ్ గుర్తింపునకు రిఫర్ చేసింది. భోగ్ సర్టిఫికేట్ సాధించేందుకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ఎంతో కృషి చేసింది. ప్రోగ్రాం ప్రత్యేక నోడల్ అధికారిణిగా అడిషనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలోని బృందం యాదాద్రి, వర్గల్ దేవాలయాల్లో నైవేద్యం, అన్న ప్రసాదాలు తయారు చేసే క్రమంలో అనుసరించాల్సిన నాణ్యత ప్రమాణాల గురించి అవగాహన కల్పించారు. శుభ్రత విషయంలో పాటించాల్సిన పద్ధతులు వివరించారు. దీంతో కేంద్ర బృందం జరిపిన ఫైనల్ ఆడిట్ అనంతరం రాష్ట్రంలోని రెండు దేవస్థానాలకు మొట్ట మొదటి సారిగా భోగ్ గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ సుమన్ కళ్యాణ్, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి, అధికారులు పాల్గొన్నారు.

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

- మాజీ మంత్రి రేవన్న
- ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట శనివారం, యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కర్ణాటక మాజీ మంత్రి రేవన్న, బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి రేవన్న దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో లక్ష్మీ నరసింహుడికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం, హారతి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. అనంతరం బీర్ల నివాసానికి రేవన్న ను స్వాగతించిన బీర్ల ఐలయ్య స్వామి వారి చిత్రపటం అందించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపీపీ శ్రీశైలం, ఆలేరు ఎంపీపీ అశోక్, సైదాపురం సర్పంచ్ బీర్ల శంకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, టౌన్ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు సుర్కంటి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థి నల్ల అఖిలేశ్‌యాదవ్‌కు ఆరువేల రూపాయల విలువైన సైకిల్‌ను అందజేశారు. నిరుపేదలైన నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి క్వింటాల్ బియ్యం చొప్పున పంపిణీచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని మాట్లాడారు. నిరుపేద కుటుంబాలకు వెంకట్‌రెడ్డి ఆర్థిక సహాయ సహకారాలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు సుర్కంటి చినవెంకట్‌రెడ్డి, తొర్పునూరి ఈశ్వర్‌గౌడ్, గుండు మల్లయ్యగౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తొర్పునూరి రవిగౌడ్, నల్ల బాలయ్య, పర్వతాలుయాదవ్, చామకూర రాజయ్య, బోదుల శంకరయ్య పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు జీవన భృతి నెలకు రూ.10 వేలు ఇవ్వాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడంతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు మానవతా దృక్పథంతో ప్రతి నెల రూ.10 వేలు జీవనభృతి ఇచ్చి ఆదుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్వయంకృషి ఆటో యూనియన్ భువనగిరి కొత్త బస్టాండ్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) సభ్యుల సమావేశం అధ్యక్షులు ఎడ్ల నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఇమ్రాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భువనగిరి కొత్త బస్టాండ్ లో ఆటోలకు స్టాండ్ కేటాయించాలని, తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగం లో సుమారుగా 15 లక్షల మంది ఆటో మీద ఆధారపడి జీవిస్తున్నారని, పరోక్షంగా 40 లక్షల మంది వారి కుటుంబ సభ్యులు వారిపై ఆధార పడి జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆదుకోక పోతే వాహన రంగంపై ఆధారపడిన ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులు ఆటోలు ఎక్కకపోవడంతో ప్రస్తుతం రోజుకు రూ. 200 నుండి 300 మాత్రమే సంపాదించడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జిల్లా కేంద్రం భువనగిరి లో పార్కింగ్ స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎడ్ల నరేష్, ఉపాధ్యక్షులుగా సిద్ధంకి శ్రీనివాస్, మగ్రి శివ, ప్రధాన కార్యదర్శిగా తారాల ఉపేందర్, సహాయ కార్యదర్శులుగాబోడ స్వామి, మాటూరి సతీష్ కోశాధికారిగా బండారి సుమన్, కార్యవర్గ సభ్యులు:- ఏర్పులే ఎల్లయ్య, మాటూరి శీను, మిర్యాల స్వామి, మిర్యాల సత్యనారాయణ, బీర రవి, ఆకుల రాజు, ఇట్టబోయిన గణేష్ ఎన్నుకున్నారు.

' వివేకానందుని మార్గం సదా ఆచరణీయం'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



వివేకానందుడి మార్గం అందరికీ సదా ఆచరణీయమని యువజన అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు డా. తిరునగరి శ్రీనివాస్, ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆలేరు వివేకానంద కూడలిలోని వివేకానంద విగ్రహానికి పూలమాలార్పణ అనంతరం స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా "శ్రీ వివేకానంద సేవా సమితి" ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని వారు మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవ అన్న స్వామి వివేకానందుడి మాటలను గుర్తు చేసారు. రక్తదానం చేసి ప్రాణాపాయంలోఉన్నవారిని కాపాడడం వల్ల మన జీవితం సార్థకమవుతుందని, యువకులు వివేకానందుడి మార్గంలో నడచి జీవితం సార్థకం చేసుకోవాలని వారు ఉద్బోధించారు. కార్యక్ర మానికి ట్రస్టు అధ్యక్షులు శ్రీ బాదం ప్రకాశ్ అధ్యక్షత వహించి జిల్లాలో పలు సేవా కార్యక్ర మాలు చేపడు తున్నట్లు తెలిపారు. ట్రస్టు సభ్యులు సూదగాని ఆంజనే యులు, బొక్క మాధవ రెడ్డి, తాడెం పాండు శిబిర నిర్వహణను పర్యవేక్షించారు. హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కమటం రమేశ్, దూడల వెంకటేశ్, పత్తి సతీశ్, ఆదర్శ్, విజయ్, శ్రీధర్, పాండు, పాఠశాల ఆచార్యులు తరిగొప్పుల రమేశ్, జూకంటి సిద్దులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, మైలబోయిన పావని, దాసి కవిత,పిసికె గణేష్ పాల్గొన్నారు.

సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డికి నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి మండలం హనుమపురం గ్రామ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజిరెడ్డి శనివారం ఉదయం అనారోగ్య కారణంగా మృతి చెందారు. హనుమపురం గ్రామంలో వారి స్వగృహంలో భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

రణజానాయక్ మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండలంలోని దంజీలాల్ తండా గ్రామానికి చెందినటువంటి బిఆర్ఎస్ నాయకులైనటువంటి రమావత్ రణజా నాయక్ మృతి బాధాకరమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్ అన్నారు. శనివారం దంజీలాల్ తండా గ్రామంలో రణజ నాయక్ అమృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రమావత్ లలిత బీమ్ సింగ్ నాయకులు బంధువులకు కుటుంబ సభ్యులకు అన్నదానం చేశారు. పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కిషన్ నాయక్, రవి బావోజీ, శ్రీను, కృష్ణ, రామ్ కోటి తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం అనాజీపురం గ్రామానికి చెందిన ఏదునూరి వెంకటేష్ (19) అనే వ్యక్తి నిన్న రాత్రి 7 గంటలకు హైదరాబాద్ లో అతని స్నేహితుడి పుట్టిన రోజుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి అతని పల్సర్ బైక్ టిఎస్ 30 జె 3157 పై వెళ్ళాడు. ఉదయం తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో అందాజా 6 గం. 40 ని. ల ప్రాంతంలో రేణుకా ఎల్లమ్మ గుడి సమీపంలో గల వెన్నెల కాలేజ్ దగ్గర హై రోడ్డు పక్కన గల హెచ్చరిక రాళ్ళను ప్రమాదశాత్తు ఢీ కొట్టడం తో తలకి బలమైన రక్తగాయం తగిలి అక్కడికక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఏదునూరి కేశవులు పిర్యాదు మేరకు భువనగిరి రూరల్ యస్ ఐ వి సంతోష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని కేసీఆర్ కాలనీకి చెందిన గాడిపల్లి భబిత ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుమారుడు గాడిపల్లి ప్రశాంత్, ఇతర కుటుంబ సభ్యులకు, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నివాసంవద్ద పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థికసహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య , కౌన్సిలర్ బేతి రాములు, పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుతాటి అంజన్, పార్టీ పట్టణ కార్యదర్శి దయ్యాల సంపత్, పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు జూకంటి చిన్న ఉప్పలయ్య,వార్డు అధ్యక్షుడు సీస సత్తయ్యగౌడ్, అజయ్, వెంకటేష్, ఎండి ఫయాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


డివిజన్ స్థాయి క్రికెట్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని , డివిజన్ స్థాయి క్రికెట్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఎంపీపీ గంధమాల అశోక్, సర్పంచ్, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ క్రీడలను ప్రారంభించారు.వారం రోజులపాటు క్రీడ నిర్వాహకులు క్రికెట్ క్రీడలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి , విజయేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహులు, డాక్టర్ రమేష్, బండ వీర మల్లయ్య, రాజశేఖర్, అమృతం బాలరాజు, మామిడాల భాను, అశోక్, ప్రవీణ్, భాస్కర్ పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామరం



గ్రామ అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని బొమ్మల రామరం మం డలం హాజీపూర్ సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్ కోరారు. శనివారం యాదగిరి గుట్టలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల నరసింహ, సంజీవరెడ్డి, అశోక్, నరసింహ, రాజు, శంకరయ్య, సుమన్, మల్లేష్, రమేష్, బాబు, పరమేష్, మోహన్ రెడ్డి, మహేష్,కళ్యాణ్, వంశీ, గిరిబాబు,పాల్గొన్నారు.

ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని పహిల్వాన్ పురంకు చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో సంక్రాంతి సంబరాలలో భాగంగా శనివారం ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మనీషాకు మొదటి బహుమతి 2,116 నగదు, శ్యామల జ్యోతి కి రెండవ బహుమతి 1516 నగదు, మూడవ బహుమతి తాడూరి కుటుంబ సభ్యులకు 1116 చొప్పున ముగ్గురికి అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మండలంలోని వెంకటాపురానికి చెందిన మునుకుంట్ల సత్తయ్య అనారోగ్యానికి గురై శుక్రవారం మృతిచెందడంతో వారి కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత జంగారెడ్డి సౌజన్యంతో 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు, కొత్త నర్సింహా, కొత్త రాం చెంద్రమ్, పులిపలుప్పుల రాములు పాల్గొన్నారు.

నేడుగోదా రంగనాయక స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలోని అనుబంధ అమ్మవారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీగోదారంగనాయక స్వామీ కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలిపారు. శనివారం ఆలయంలో అమ్మవారికి 108 కలశాలతో అష్టోత్తర శత కలశాభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రి హరిదాసు వారసత్వాన్ని కొనసాగిస్తున్న భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట మండల కేంద్రానికి చెందిన భాగ్యలక్ష్మి తన తండ్రి రేపాక మురళి హరిదాసు వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తుంది. రేపాక బుచ్చయ్య నుండి వారసత్వంగా వచ్చిన హరిదాసు వృత్తిని రేపాక మురళి 45 సంవత్సరాల పాటు నిర్వహించారు. అనారోగ్య కారణంగా ఇలాంటి ప్రభుత్వ సహాయ సహకారాలు ప్రోత్సాహం అందకుండానే మురళి చనిపోగా కూతురు భాగ్యలక్ష్మి తండ్రి వృత్తిని బాధ్యతాయుతంగా తీసుకొని ఏడేండ్ల నుండి కొనసాగిస్తూ వస్తోంది. ధనుర్మాసంలో గ్రామంలో వేకువజామున ప్రజలను మేలుకొలుపుతూ గోదాదేవి వచనాలతో పాటలు పాడి తన తండ్రి ఆశయాన్ని వృత్తిని చేపడుతూ వస్తుంది. గోదాదేవి చరిత్ర ,శ్రీకృష్ణుని చరిత్ర ,పాశుర పాఠనాలు గావిస్తూ గ్రామంలో భాగ్యలక్ష్మి పర్యటిస్తుంది. తన తండ్రి మురళి సేవ ను గ్రామస్తులు గుర్తు చేస్తూ భాగ్యలక్ష్మి కి వస్త్రా, నగదురుపేనా తోచినంతగా ఇస్తున్నారు. గతంలో తన తండ్రి పాడిన పాటలను ప్రత్యేకంగా క్యాసెట్ రూపంలో కూడా ఈమాసంలో ఉదయాన్నే భాగ్యలక్ష్మి గ్రామస్తులకు వినిపిస్తున్నారు. పాటలు రూపంలో తన తండ్రి సజీవంగానే ఉన్నాడని భాగ్యలక్ష్మి సంతోషంగా తెలుపుతోంది. తీవ్రమైన చలిలోనూ కీర్తనలు ఆలపించడం ఏమాత్రం ఇబ్బంది కావడం లేదని భోగి, మకర సంక్రాంతి రోజుల్లో గృహ సందర్శన చేస్తుండడంతో గ్రామస్తులు తోచినంత సహకారం అందిస్తున్నారని సత్కరిస్తున్నారని ఆమె తెలిపారు. కాగా గతంలో మాదిరిగా ప్రజల నుండి ఆశించినంత ప్రోత్సాహం సహకారం వండడం లేదని భాగ్యలక్ష్మి తెలిపారు. రేపాక కుటుంబం మూడు తరాల వారు రాజపేటలో ధనుర్మాసంలో హరిదాసు నామ కీర్తనలు చేయడం గ్రామానికి ప్రజలకు ఎంతో శ్రేయస్కరమని గ్రామస్తులు చెబుతున్నారు.

సాయి యాదాద్రి సేవా సంస్థ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

సాయి యాదాద్రి సేవాసంస్థ సేవలు మరువలేనివని స్థానిక కౌన్సిలర్ ఉబ్బు వరమ్మవెంకటయ్య అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల తంగడపల్లి గ్రామానికి చెందిన గాద నరసింహ-కమలమ్మ చిన్న కుమారుడు గాదె బాబురావు రామోజీ ఫిలిం సిటీలో టెక్నీషియన్ గా పనిచేస్తున్నారు.పని ముగించుకుని ఫిలిం సిటీ ముందు రోడ్డు దాటుతుండగా వెనకనుంచి లారీ వచ్చి ఢీ కొట్టింది.దానితో రెండు చేతులు ఎడమ కాలు విరిగింది.విషయం సాయి యాదాద్రి సేవా సంస్థ అధ్యక్షులు దబ్బేటి అశోక్ కు తెలియజేయగా వెంటనే స్పందించి 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులను కౌన్సిలర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల చేతుల మీదుగా బాధ్యత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉబ్బు వరమ్మవెంకటయ్య మాట్లాడుతూ గతంలో మున్సిపల్ పరిధిలో ఉన్న నిరుపేదలకు ఈ సేవా సంస్థ ద్వారా సేవలందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సిలివేరు శ్రీనివాస్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షులు ఢిల్లీ శంకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి ఉపాధ్యక్షులు దాసోజు బిక్షమాచారి జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికంటి రమేష్ గుప్తా సాయి యాదాద్రి సేవా సంస్థ పెద్ద కొండూరు ఆశ్రమం ప్రధాన కార్యదర్శి జె.వై శెట్టి కార్యదర్శి మహేష్ చినకాని యువరాజు గ్రామస్తులు దాసరి వెంకటేష్, మనోహర్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరిస్తే బీఆర్ఎస్‌కు పతనం తప్పదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమకారులను విస్మరిస్తే, బీఆర్ఎస్ పార్టీ పతనం తప్పదని బీఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు మాదానిపిలీప్ శనివారం అన్నారు. ఆలేరు పట్టణంలో ఆయన నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్‌తో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల ఒంటెద్దు పోకడల కారణంగానే గడిచిన ఎమ్మెల్యే ఎన్నికలలో ఓటమి చూడాల్సి వచ్చిందని విమర్శించారు. ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలను,అధికారం అనుభవించిన నాయకులు, పట్టించుకోలేదని, వారు బాగోగులు చూసుకొని కారణంగానే భారీ ఓటమికి గురికావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. తప్పులు సరిదిద్దుకోకపోతే భవిష్యత్తులో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సైతం ఇదే పరిస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని మెదులుకోకపోతే పతనం తప్పదన్నారు.

కురుమలు సంఘటిత శక్తిగా ఎదగాలి

నవతెలంగాణ-రాజపేట

వెనుకబడిన వర్గాల్లో బలమైన సామాజిక వర్గమైన కురుమ కులస్తులు విద్యా ,ఉద్యోగ, ఆర్థిక ,రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందని కురుమ సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు గవ్వల నరసింహులు, జూకంటి ప్రవీణ్ కుమార్, డోకే బాలకృష్ణ అన్నారు. శనివారం చల్లూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ఆవిష్కరించి మాట్లాడారు. కురుమలు సంఘటితశక్తిగా దిగినప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా నాయకులు కాదూరి అచ్చయ్య, కవిడే మహేందర్, గుంటి కృష్ణ, చల్లూరు కురుమ సంఘం నాయకులు చెట్బూరు కుమార్, బింగి కరుణాకర్, మీస బాలయ్య, మీస బాల మల్లయ్య చెట్టుకూరి నరసయ్య, చెంచు యాదగిరి, బింగి మల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలో నవభారత్ యూత్ అసోసియేషన్ వారికి శనివారం గౌటే ఫౌండేషన్ తరపున క్రికెట్ కిట్ ను అందజేశారు. అట్టి కిట్‌ను గౌటి లక్ష్మణ్ అసోసియేషన్ సభ్యులకు అందించారు. క్రీడలలో ప్రోత్సాహం అందించేందుకు తనవంతుగా మున్ముందు సహకరించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గౌటే ఫౌండేషన్ లక్ష్మణ్ కు నవభారత్ యూత్ అసోసియేషన్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, రాజపేట ఎంపిటిసి దాచెపల్లి రాజు, రాంగుల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, కోయ జాన్, బాలరాజు, సున్నం బట్టి రాజు, గౌటే అరుణ్, బాచి, కాకర్ల భరత్, గుర్రం శ్రవణ్, గొల్లపల్లి సాయి, ఎండి ముబారక్, కొంక భాస్కర్, పుంటి కూర చింటూ, సగ్గు ఆంజనేయులు, లక్ష్మణ్, ఎర్రబాబు, గాండ్ల వెంకటేష్, కరుణాకర్, మహేష్, కమలాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో 3వ వార్డులో డ్రెయినేజీ పైపులైన్ నిర్మాణ పనులను సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నిధుల నుండి 35 లక్షలతో డ్రెయినేజీ పనులు, సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్టు తెలిపారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు చేకూర్చేలా తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు సభ్యులు త్రతదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో భారీగా వాహనదాల రద్దీ

నవతెలంగాణ-చౌటుప్పల్



సంక్రాంతిపండుగ సందర్భంగా హైద్రాబాద్ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలు, వివిధ ప్రాంతాల్లోని సొంత ఊళ్లకు వాహ నాలతో వెళ్తుం డడంతో శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ సుమారు రెండు కిలోమీటర్ల మేర ఏర్పడింది. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా పోలీసులతోపాటు జీఎంఆర్ సంస్థ ముమ్మరంగా పనిచేస్తుంది. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రయాణికుల వాహనాలకు ఇబ్బందులు కలుగకుండా ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన భువనగిరి ధనుంజయ్ గౌడ్ ఆకస్మాత్తుగా మరణించగా, ఆయన కుటుంబానికి అండగా మేమున్నామంటూ బాల్య స్నేహితులు 36 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా భూష బోయిన నరసింహ యాదవ్, చిన్న బాలేశ్వర్ మాట్లాడుతూ జెడ్పిహెచ్ఎస్ చందుపట్ల 1997 -98 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా 36,000 రూపాయలను మిత్రుడి కుటుంబానికి అందజేసినట్లు, భవిష్యత్తులో మిత్రుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నల్ల మాసు దానయ్య, భుష బోయిన శ్రీశైలం, దొండపల్లి గౌరారెడ్డి, దంతూరి స్వామి, సుబ్బురు భాస్కర్, జహంగీర్, సర్దార్ శ్రీశైలం, నల్ల మచ్చ శివరాజ్ గౌడ్, మాటూరి ఎల్లేష్, పోల్లేపల్లి చంద్రశేఖర్, సిలువేరు శ్రీనివాస్, మిత్రబృతం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలపై యువత ఆసక్తిని పెంచుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం



యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం బొమ్మల రామారం మండలం మర్యాల గ్రామంలో నిర్వహించిన జై హనమన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. మచ్చ బాలకృష్ణ గౌడ్ జ్ఞాపకార్థంగా టోర్న మెంట్ నిర్వహించడం ఎంతో సంతోషకరమైందని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. గ్రామంలోని యువతకు ఎల్లప్పుడూ తన సహాయ, సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం క్రీడల నిర్వాహకులు ఐలయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమారుడు మచ్చ శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు తనిఖీ



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

బెల్ట్‌షాప్‌ల ద్వారా మద్యం కలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాఘవేంద్ర అన్నారు.శనివారం ఆయన మండలంలోని లచమ్మగూడెం, పుట్టపాక, సర్వేలు,శేరిగుడేం గ్రామాలలోని బెల్ట్ షాపులను తనిఖీ చేశారు. బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే వారి ఇళ్లను సీజ్ చేస్తాంమన్నారు. వైన్‌షాప్ యజమానులు బెల్ట్ షాప్‌లకు మద్యం అమ్మితే లైసెన్స్ హెూల్డర్ పైన కటిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు సిబ్బంది ఉన్నారు.

సోమేశ్వరాలయంను దర్శించుకున్న ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శనివారం సోమేశ్వర దేవాలయాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య , కర్నాటక మాజీ మంత్రి రేవన్నతో కలిసి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గంధమల అశోక్, చీర శ్రీశైలం, కనుగు బాలరాజు, అమృతం బాలరాజు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నందికొండలో మళ్లీ కరోనా కలకలం

- భయపడాల్సిన అవసరం లేదంటున్న వైద్యులు
- రెండు పాత వేరియంట్ కేసులు నమోదు
- కమలా నెహ్రూ దవాఖానలో ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు
- వైరస్ బారినపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచన
- మాస్క్ తప్పనిసరి అంటున్న వైద్యులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కరోనా వైరస్ మళ్లీ అలజడి సృష్టిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలతో పాటు భారత్‌లోనూ కరోనా వైరస్ కొత్త వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల11న నాగార్జునసాగర్ నందికొండలో రెండు కరోనా కేసులు వెలుగుచూశాయి. కొవిడ్ లక్షణాలతో బాధపడుతున్న ఇద్దరు స్థానిక కమలా నెహ్రూ దవాఖానకు వెళ్లి కరోన పరీక్ష చేయించుకోగా పాజిటివ్ వచ్చింది. వీరు ఒకరు హిల్ కాలాని,మరొకరు సాగర్ పరిసర ప్రాంతంకు చెందినవారిగా అధికారులు చెబుతున్నారు. కొత్తగా వ్యాప్తి చెందుతున్న జెఎన్1 కరోనా వేరియంటా?, కాదా?...అనే విషయం నిర్ధారించేందుకు బాధితుల నుంచి నమూనాలు సేకరించనున్నారు.జెఎన్1 నిర్ధారణ పరీక్షలు కమలా నెహ్రూ దవాఖానలో లేవని,మరోచోటికి శాంపిల్స్ ను పంపించిన అనంతరం రెండు, మూడు రోజుల్లో ఫలితాలు వస్తాయని అధికారులు చెబుతున్నారు.అయితే ఇవి కొత్త కేసులు కావని గతంలో కరోన సోకి కోలుకున్న రోగికి మాత్రమే ఈ లక్షణాలు



బయటపడుతున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వాళ్లకి దగ్గు, జలుబు ఉన్న కూడా కరోన పాజిటివ్ చూపిస్తుందని పాత వేరియంట్ ఉన్న మూడు రోజులలో తగ్గుతుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఈ సీజన్లో కరోనా వ్యాధి చూపిస్తుండడం సహజమని చెబుతున్నారు. కరోనా దగ్గు, జలుబు లాగా మామూలు రోగంగా మారిందని డాక్టర్లు చెబుతున్నారు. పాత కరోనా కిట్లతో పరీక్షలు చేయవద్దని డాక్టర్లకు సూచనలు ఉన్నాయని వచ్చే 17వ తేదీ బుధవారం కొత్త వేరియంట్ కిట్లు రానున్నట్లు కమలా నెహ్రూ దవాఖాన సూపరింటెండెంట్ భాను ప్రసాద్ తెలిపారు. కొత్త కేసుల పట్ల ఆందోళన అవసరం లేదని ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు.

లక్షణాలు ఇవి..

కొవిడ్ వైరస్ బారినపడిన వారిలో పొడి దగ్గు, తుమ్ములు, ఒళ్లు నొప్పులు, బలహీనత, అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ తరహా లక్షణాలతో మూడు నుంచి ఐదు రోజులపాటు బాధపడుతూ మందులు వాడుతున్నా ప్రయోజనం లేకపోతే కరోనా నిర్ధారిత పరీక్ష చేయించుకోవాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి...డాక్టర్ భాను ప్రసాద్,కమలా నెహ్రూ దవాఖాన సూపరింటెండెంట్

వైరస్‌కు సంబంధించిన వేరియంట్ ఏదైనా తీసుకునే జాగ్రత్తల్లో మార్పు లేదు. జనసమర్థంగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండడం, మాస్క్ ధరించడం, చేతులు తరచూ శుభ్రపరుచుకోవడం, వ్యాధి లక్షణాలు ఉంటే సకాలంలో పరీక్ష చేయించుకుని వైద్య సేవలు పొందడం చేయాలి. కొత్త వేరియంట్ కొంత ఇబ్బందికరమైనది అయినప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. తగిన జాగ్రత్తలు పాటించకపోతే వైరస్ వేగంగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. గర్భిణులు, దీర్ఘకాలిక రోగులు, చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరం.

జేఎన్1 లక్షణాలు- ఇది వచ్చినవారికి జలుబు తీవ్రంగా ఉంటుంది. విపరీతమైన దగ్గు, ఆయాసం వస్తుంది. జ్వరంతో ఈ లక్షణాలు మొదలవుతాయి. పిల్లికూతలు కూడా వస్తాయి. న్యుమోనియా తరహా లక్షణాలకు దగ్గరగా తీసుకువెళుతుంది. కానీ ఆ దశకు చేరుకోకపోవచ్చు.



సోదర భావం పెరగడానికి క్రీడలు దోహదం

- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మనుషుల మధ్య ప్రేమ భావం, సోదర భావం పెరగడానికి క్రీడలు తోడ్పడతాయని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి క్రీడల్లో ముందున్న ఎంజా నిషాను ఈ సందర్భంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, శారీరక దారుఢ్యాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయని, కంప్యూటర్ యుగంలో క్రీడలను గ్రామాలలో బతికిస్తున్నామంటే గ్రామీణ యువత ప్రోద్బలం ఎంతో ఉందన్నారు. క్రీడలకు కావలసిన వసతులను ప్రభుత్వం నుంచి, అవసరమైతే బీర్ల ఫౌండేషన్ నుంచి ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడాకారులను ఆర్థికంగా, మానసికంగా ప్రోత్సహించి బంగారు భవిష్యత్తు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. కాచారం గ్రామంలో యువత మంచి ఆలోచనలతో ముందుకు పోతున్నందుకు పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి, ఎడ్ల రామ్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఏలేందర్ రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, మండల కోఆప్షన్ సభ్యులు యాకూబ్, యాదాద్రి జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు బీటీనగరం లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, యూత్ అధ్యక్షులు వైద్యుల ప్రకాష్, మాజీ సింగల్ విండో చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దడిగే ఇస్తారి, సీనియర్ నాయకులు ఇప్ప రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



- పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించుటకు కృషి చేస్తానని పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ, ఉద్యోగులు కోరుకున్న పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్టీలో బాధ్యతలు నిర్వహిస్తున్న వారంతా ప్రస్తుత ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉంటూ ఉపాధ్యాయుల అన్ని రకాల సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాల నుండి బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన చెందారు. 317 జీవో వల్ల నష్టపోయిన వారు, భార్యాభర్తల బదిలీలు, సిపిఎఫ్ విధానం, పిఈటి, భాషా పండితుల అప్ గ్రేడేషన్ సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న వివిధ రకాల బిల్లుల చెల్లింపులు, బదిలీ అయి విడుదల కాని ఉపాధ్యాయ సమస్యలు సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న వివిధ రకాల ఉద్యోగుల సమస్యలు, కేజీబీవీ ఆదర్శ పాఠశాల పనిచేస్తున్న వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వివిధ సంఘాలకు చెందిన వారు పీఆర్‌టీయూలో చేరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, డాక్టర్ సరస్వతి సత్యనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుమల బాల్ రెడ్డి, కొడదల శంకర్, రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షులు మంచిరెడ్డి అనంత్ రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంపొందించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఉద్యోగులు అకుంటిత దీక్షతో పనిచేసి న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంపొందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు సూచించారు. శనివారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఆ సంఘం అధ్యక్షులు మాతంగి వీరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా పరిపాలన అధికారి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, యూనియన్ సభ్యులు సాగర్ రెడ్డి, లతీఫ్ పాషా, గిరిధర్, రాంబాబు, వంశీకృష్ణ, జంగయ్య, సరిత, ఉష, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-మర్రిగూడ

ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని, వైద్యం అంటేనే సేవ అని సేవ చేసే కమిట్మెంట్ ఉన్నవాళ్లే ఇక్కడ ఉండాలని, లేని వాళ్ళు వెళ్లిపోవచ్చని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్యకేంద్రంలో వైద్య శాఖపై సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వైద్య సిబ్బందిని ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో మర్రిగూడలో 30 పడకల ప్రభుత్వాసుపత్రి కేవలం భవనం మాత్రమే ఉండేతప్ప మౌలిక సదుపాయాలు శూన్యమని సరైన సదుపాయాలు లేక ఈప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. త్వరలోనే ఆస్పత్రిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైద్య సిబ్బందికి కూడా ప్రజలు సహకరించాలని కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రోద్బలంతో వైద్యసిబ్బందిని ఒత్తిడికి గురి చేస్తున్నట్టు వైద్య సిబ్బంది ఆరోపిస్తున్నారన్నారు.దీనిపై పోలీసులు స్పందించి సీరియస్‌గా యాక్షన్ తీసుకోవాలని సూచించారు. మునుగోడును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రతిఒక్కరూ పార్టీలకతీతంగా ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు.సమావేశానికి ముందు తొలిసారిగా మండలానికి వచ్చిన ఎమ్మెల్యేను తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ తారక రామన్, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పార్టీ నాయకులు పూల బొకేఇచ్చి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ మాతృ, సూపరింటెండెంట్ శంకర్‌నాయక్, వైద్యులు దీపక్, రాజేష్, పాండురంగ, లౌక్య, తరుణ్, ప్రణయ్, ప్రవీణ్, పార్టీ నాయకులు రాందాస్ శ్రీనివాస్, ముద్దం నరసింహ గౌడ్, మేకల జగన్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, మాస నీలిమ చంద్రశేఖర్, మేతరి యాదయ్య, ఎన్నమనేని రవీందర్‌రావు, జమ్ముల వెంకటేష్, సత్తిరెడ్డి, వడ్డే ముత్యాలు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ ఏర్పాటు చేయడం సంతోషం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలంతా ఒక దగ్గర చేరి పండుగ వాతావరణం జరుపుకోవడం సంతోషకరమని రామగిరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మెన్ కవిత ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అమూల్య అన్నారు.డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా శనివారం నల్గొండ పట్టణంలో శివ శంకర్ స్వీట్ హౌస్ వద్ద ఎస్ ఆర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ రంగుల వల్లే మీ జీవితాలు కూడా కలర్ ఫుల్ గా ఉండాలన్నారు. మహిళలు ముగ్గుల పోటీల్లో మంచి ప్రతిభా కనబరిచారని అన్నారు. మంచి కాన్సెప్ట్ తో ఆడపిల్లని పుట్టనిద్దాం చదవనిద్దామని ముగ్గురూపంలో తెలియజేసిన మహిళ సంతోషికి మొదటి బహుమతి అందజేశారు. రెండో పండుగ వాతావరణాన్ని తెలియజేసిన మహిళ ఉషారాణికి రెండవ బహుమతిని అందజేశారు. మూడవ బహుమతి ఊర్మిలకు అందజేశారు. ఈ సందర్భంగా ముగ్గుల ప్రోగ్రాం నిర్వహించిన డీవైఎఫ్ఐ కమిటీని అభినందించారు. అనంతరం డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం పోరాటాలు చేయడమే కాకుండా వాళ్ళజీవన విధానంలో భాగంగా ప్రతి పండుగను అందర్నీ ఐక్యం చేస్తూ జరుపుకోవడానికి ఇట్లాంటి పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రామగిరి మల్టీప్లెక్స్ హాస్పిటల్ చైర్మెన్‌కవిత గైనకాలజిస్ట్ డాక్టర్ అమూల్యని శాలువాతో సన్మానం చేశారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నల్గొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తిక్, గుండాల నరేష్, వైఎఫ్ఐ ఉమెన్స్ వింగ్ నాయకురాలు పెద్దగోని ప్రశాంతి, డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎడ్ల తరుణ్, సుశాంత్, షుస్మా కాలనీవాసులు ,తదితరులు పాల్గొన్నారు.



చందనలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం బోగి, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. బోగి మంటలు వెలిగించారు. చిన్నారులకు బోగి పండ్లు పోశారు. హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ల విద్యార్థులు వేసిన వేషధారణతో పలువురిని ఆకట్టుకున్నారు. గాలిపటాలు ఎగురవేశారు. విద్యార్థినులు రకరకాల రంగులతో అందమైన ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, జగదీశ్వరి, అర్చన, కవిత, స్రవంతి పాల్గొన్నారు.

'పిచ్చయ్య ఆశయాలను సాధిస్తాం'

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్



సీపీఐ(ఎం) నాయకులు పారుపల్లి పిచ్చయ్య ఆశయాలనుసాధిస్తామని ఆ పార్టీ మండలకార్యదర్శి పోషనబోయిన హుస్సేన్ అన్నారు.శనివారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పారుపల్లి పిచ్చయ్య 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి హుస్సేన్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పిచ్చయ్య ఎత్తినజెండాను దించకుండా అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి అన్నారు.అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డి, ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు వారి సలహాలు, సూచనల మేరకు మండలవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు, ఉద్యమాలు చేసిన వ్యక్తి పిచ్చయ్య ఆయన ఈ 21వ వర్ధంతి సందర్భంగా పిచ్చయ్య ఆశయాలు నెరవేర్చేందుకు వారి అడుగుజాడల్లో నడిచేందుకు ఆ యొక్క శాఖ వారు ఆశయాలను నెరవేరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మాదూరి నర్సింహాచారి,మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీనరసింహా, సభ్యులు, శాఖమూరి శేషగిరిరావు, తంగేళ్ల గోపరాజు, వెంగళ్రెడ్డి నారాయణరెడ్డి, శాఖమూరి శశికళ, పారుపల్లి పూర్ణావతి, వెంగల్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంగల్‌రెడ్డి, మట్టారెడ్డి, కట్ట చిన్న గోపాలరావు, కట్ట కృష్ణారావు, బిందు వెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీను, పోలబోయిన సురేష్, శాఖమూరి కృష్ణమూర్తి, కుక్క, డప్పు స్వామి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యుద్ధోన్మాద దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం వామపక్ష పార్టీలు సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రైల్వే గేట్ వద్ద, అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద చర్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాలస్తీనా ప్రజలకు ప్రపంచం అండగానిలబడి అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని, ఇజ్రాయిల్ జాతీయాహంకారాన్ని వ్యతిరేకించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు ఎంఎ ఇక్బాల్, ఆర్ జనార్ధన్, మొరిగాడి రమేష్, మామిడాల బిక్షపతి, కల్లెపు అడవయ్య, ఇక్కిరి సహదేవ్,గానగాని మల్లేష్, చెక్క వెంకటేష్, కెమెడీ ఉప్పలయ్య,మొరిగాడి అజయ్, చెక్క పరుశురాములు, నమిలి అంజిబాబు, నరేష్ , ఇక్కిరి శ్రీనివాస్, రాఘవరెడ్డి, భువనగిరి గణేష్ , వామ పాక్ష పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణంపై భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ కేంద్రంలోని బ్రహ్మంగారి గుడి పక్కన ఉన్న ఓల్డ్‌గీత స్కూల్ లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్(ఎన్ ఏ సి) ఆధ్వర్యంలో గత 12 రోజులుగా గ్రామీణ భవన నిర్మాణ కార్మికులకు వృత్తి నైపుణ్యంపై ఇస్తున్న ప్రత్యేక శిక్షణ కొనసాగుతోంది. 18ఏండ్ల నుంచి 45 ఏండ్లలోపు వారికి ఆసంస్థ సెంట్రల్ ఇన్చార్జి ఎస్ డి అఫ్రోజ్ శిక్షణ ఇస్తున్నారు. ఇందులో మూడు బ్యాచులుగా విభజించారు. ఇందులో ఒక్కొక్క బ్యాచ్ కి 30 చొప్పున ఉన్నారు. మొత్తం 90 మంది కార్మికులు శిక్షణను సద్వినియోగం చేసుకుంటున్నారు. 15 రోజులు శిక్షణ పూర్తి అయిన వారికి రూ.4500 ఇవ్వ ఉన్నట్లు సంస్థ పేర్కొంది. మరో నాలుగు రోజులు మొదటి మూడు బ్యాచ్ పూర్తి కానుంది. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్ డి. అఫ్రోజ్ శిక్షణ కార్మికులకు కట్టుడు విధానం పై అవగాహన, పలు సూచనలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనర్ రాములు, శివాజీ , సంఘం అధ్యక్షులు చేన్నగాని శేఖర్ పాల్గొన్నారు.



తొలి ఎమ్మెల్యే ఉప్పుల మల్సూర్ కుటుంబానికి ఇండ్లు మంజూరు చేస్తాం

నవతెలంగాణ-మోతె

సూర్యాపేట తొలి ఎమ్మెల్యే ఉప్పుల మల్సూర్ కుటుంబానికి ఇండ్లు మంజూరు చేయిస్తానని కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, మండల నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం మండలపరిధిలోని సిరికొండ గ్రామంలో ఉప్పుల మల్సూర్ 25వ వర్ధంతిని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి నజీర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరి కుప్పుల వెంకన్న మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. మల్సూర్ మృతి చెంది 25 ఏండ్లవుతున్నప్పటికీ నేటికీ ఆ కుటుంబానికి సొంత ఇల్లు లేక గుడిసెలో నివసిస్తూ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.సీఎంతో మాట్లాడి రాష్ట్ర రాజధాని సెంటర్‌లో ఉప్పులమల్సూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నందిగామకృష్ణారెడ్డి, మల్సూర్ కూతురు కొమరమ్మ కోడలు పూలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-పలిగొండరూరల్

అరూర్ గ్రామ మధిర గ్రామమైన అప్పారెడ్డిపల్లి కి చెందిన భవన నిర్మాణ కార్మిక పనుల నిమిత్తం వెళ్లి వస్తూ ప్రయాణంలో యాక్సిడెంట్ కు గురైన భవన నిర్మాణ కార్మికుడు కొల్పూరి రామచంద్రాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం అప్పారెడ్డి పల్లి లో రామచందర్ ను పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనుల నిమిత్తం వెళ్లి వస్తు ప్రమాదానికి గురై పనులు చేయకుండా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న కొల్పూరు రామచంద్రం ను ప్రభుత్వం ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని ప్రమాద బీమా కింద 2లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.



పాస్‌పోర్టు మిస్సింగ్

నేను అనగా నల్ల అనిత భర్త నల్ల వెంకన్న గ్రామం ఎల్లారెడ్డిగూడెం మండలం నార్కట్ పల్లి. జిల్లా నల్లగొండడిసెంబర్ 10వ తారీఖు 2023 , నాడు. మా స్వగృహంలో పండగ చేస్తుండగా నా యొక్క పాస్ పోర్ట్ మిస్ అయింది. కావున దొరికిన వారు క్రింది అడ్రస్ లో తెలుపగలరు సెల్ నెంబర్. 9885787387

పాస్‌పోర్టు మిస్సింగ్

నేను అనగా నల్ల వెంకన్న తండ్రి నల్ల నరసింహ గ్రామం ఎల్లారెడ్డిగూడెం మండలం నార్కట్ పల్లి. జిల్లా నల్గొండ. మా ఇంట్లో డిసెంబర్ 10వ తేదీన 2023 నాడు పండగ చేస్తుండగా నా యొక్క పాస్పోర్టు మిస్సైంది కావున దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.
Cell: 9885587385

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 14. 2024 | www.navatelangana.com

స్వశక్తితో ఆర్థికంగా ఎదగడం అభినందనీయం

నవతెలంగాణ-నకిరేకల్

యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగడాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అభినందించారు. శనివారం పట్టణంలోని గుండ్ల వాణి వెంకన్న ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాపులర్ షు మార్ట్ దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల సుకన్య, గాధగోని కొండయ్య, చెవుగోని శ్రీను, యాసారపు వెంకన్న, కౌన్సిలర్లు కందాల బిక్షం రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల విజేతలకు బహుమతి ప్రదానం

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని రఘునాధపాలెంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు శనివారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని విధాలా రాణించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఉచిత బస్సుప్రయాణం, మహాలక్ష్మి పథకం వంటి అనేక స్కీములు మహిళలకు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజునాయక్, మాజీఎంపీపీ తిరుమలశెట్టి అప్పయ్య, పీఏసీఎస్ చైర్మెన్ రామచంద్రయ్య, పందిరి పుల్లారెడ్డి, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ వైస్‌చైర్మెన్ రేసులో అరడజన్ మంది

- కోఆప్షన్ కోసం మాజీలు ప్రయత్నాలు
- అస్తవ్యస్తంగా పురపాలక వర్గం
- ఆసక్తికరంగా మారిన అవిశ్వాసం

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్లపై అవిశ్వాస నోటీసులు జారీ కావడంతో అరడజన్ మంది కౌన్సిలర్లు వైస్‌చైర్మెన్ పదవిపై ఫోకస్ పెట్టారు. అవిశ్వాస నోటీస్ తీర్మాన వ్యవహారాన్ని అడ్డుగా పెట్టుకొని వైస్ చైర్మెన్ పదవి కోసం తమకు అనుకూలంగా మార్చుకునేందుకు పలు పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రధానంగా చైర్మెన్ పదవి కంటే కూడా వైస్‌చైర్మెన్ పదవికే పోటీ తీవ్రంగా ఉన్నట్లుగా స్పష్టమవుతుంది. ఇంకో ఏడాది పదవి కాలం ఉన్న వైస్‌చైర్మెన్ పదవిని ఎలాగైనా సరే దక్కించుకోవాలని శిబిరంలో ఉన్న పలువురు కౌన్సిలర్లతో పాటు ఇక్కడ ఉన్న కొంతమంది కౌన్సిలర్లు కూడా ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పరిశీలిస్తే.... బీఆర్ఎస్‌కు చెందిన కొండపల్లి దిలీప్‌రెడ్డి 31 వ వార్డు కౌన్సిలరైన తన భార్య నిఖిలను చైర్మెన్‌గా చేయడానికి గాను 32 మందితో సంతకాలు చేయించి అవిశ్వాసానికి తెరలేపిన విషయం



తెల్సిందే. ఈ క్రమంలో ఆయన తన మద్దతుదారులైన బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్లను హైదరాబాద్‌కు తీసుకెళ్లి విల్లాలో పెట్టగా మిగతా కాంగ్రెస్‌కు చెందిన కౌన్సిలర్లు మాత్రం జిల్లాకేంద్రంలోనే వున్నారు. కాగా ఇక్కడే అస్సలు ట్విస్ట్ స్టార్ట్ అయింది. చైర్మెన్ పదవి విషయంలో అభ్యంతరం చెప్పని పలువురు కౌన్సిలర్లు వైస్‌చైర్మెన్ విషయంలో మాత్రం పేచీ పెడుతున్నట్లు గా తెలుస్తోంది. ఈ క్రమంలో చూస్తే ఇప్పటికే కాంగ్రెస్‌కు చెందిన ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్‌కే వైస్‌చైర్మెన్ పదవి అని ప్రచారం సాగుతుండగా....తమకు కూడా వైస్ కావాలని పలువురు లీకులు ఇస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ నుండి బైరు శైలేందర్‌గౌడ్, పోలగాని కవిత బాలుగౌడ్ లు వైస్‌చైర్మెన్ పదవిని ఆశిస్తున్నారు. అదేవిధంగా ఇదే పార్టీ నుండి పటేల్ రమేశ్‌రెడ్డి వర్గీయులైన కౌన్సిలర్లు షఫీఉల్లా, వెలుగు వెంకన్న లు కూడా వీటిపై ఆశపెట్టుకున్నట్టు సమాచారం. ఇక బీఆర్ఎస్‌లో మాత్రం జహీర్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్‌లు వైస్‌చైర్మెన్ పదవిని దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. ఇక పోతే బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్లు మాత్రం మౌనంగా ఈ పరిణామాలను వీక్షిస్తున్నారు. ఇలా వైస్‌చైర్మెన్ పదవి కోసం ఇంతమంది కౌన్సిలర్లు ఆశించడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుండగా మరికొందరు మాజీ కౌన్సిలర్లు కోఆప్షన్ పదవుల కోసం లాబీయింగ్‌లు మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. ఈ పరిణామాలతో పురపాలక వర్గం అస్తవ్యస్తంగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ఈ నెల 27 న జరిగే అవిశ్వాస ఎపిసోడ్‌ను పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఏం జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

- తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండటౌన్

సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు ప్రజలందరికీ తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి నవ తెలంగాణ దినపత్రిక

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు

నవతెలంగాణ-నూతనకల్



ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తుందని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు అన్నారు శనివారం మండల కేంద్రంలో నవతెలంగాణ దినపత్రిక ప్రచురించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చి పరిష్కారం కోసం నిరంతరం నవతెలంగాణ పత్రిక కథనాలు ప్రచురిస్తుందని గుర్తుచేశారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న, సంక్షేమపథకాలను గ్రామ ప్రజల అందరికీ అందే విధంగా వార్తలు, కథనాలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా నాయకురాలు మహేశ్వరం చంద్రకళవెంకన్న, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, నాయకులు, పగిళ్ల అశోక్‌రెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, బండారులింగారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, బాణాల సుదర్శన్‌రెడ్డి, తీగల మల్లారెడ్డి, ఫజ్జు, కూసు వెంకన్న, సాబాది వాసుదేవరెడ్డి, తిరుమలగిరి వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియాలతా రాముగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-సూర్యాపేట

వారంతా పూర్వ విద్యార్థులు ఒకటిగా అనుకొని ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను పంచుకొనీ నాటి గురువులను సన్మానించుకున్నారు..ఆత్మీయతను పెంచుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నెంబర్ 2 పాఠశాలకు చెందిన 2000- 2001 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు 23 సంవత్సరాల తర్వాత శనివారం స్థానిక ఎస్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించడంతో పాటు తమతో కలిసి చదువుకొని అమరులైన స్నేహితులను తలచుకొని కంటతడి పెట్టి నివాళులర్పించారు. అనంతరం నాటి స్నేహితులంతా కలిసి భారీ కేకును కట్ చేసి నాడు పాఠశాలలో జ్ఞాపకాలను ఒకరికి ఒకరు పంచుకున్నారు. తమ గురువులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని నేడు జీవితంలో స్థిరపడిన తీరును ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనం మొదలు చివరివరకు ఆట పాటతో నాటి విద్యార్థులంతా నేటి విద్యార్థులుగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు లక్ష్మయ్య, సుధీర్‌రెడ్డి, అశోక్‌కుమార్, ఎల్లయ్య, సలీం, కరుణాకర్, రేణుక, పద్మావతి, రమేష్, నరహరి, పూర్వ విద్యార్థులు బాబుగౌడ్, జయరాజ్, గోవర్ధన్, రమేష్, శ్రీనివాస్, కల్యాణి, మంజుల, తైసిన్, ఝాన్సీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పంతంగి టోల్‌గేట్ వద్ద సంక్రాంతి రద్దీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో ధర్మోజిగూడెం క్రాస్ రోడ్ నుండి పంతంగి టోల్ ప్లాజా వరకు ఆంధ్రప్రదేశ్ కు వెళ్లే వాహనాలతో శనివారం ట్రాఫిక్ జామ్ అయింది. సంక్రాంతి పండుగ సందర్భంగా



కార్లతో విజయవాడ హైదరా బాద్ జాతీయ రహదారిపై 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ తో కార్లు నిలిచిపోయాయి. 11వ తేదీ సాయంత్రం నుండి శనివారం రాత్రి వరకు 60 వేలల్లో కార్ల రాకపోకలు జరిగాయని చౌటుప్పల్‌టౌన్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.దేవేందర్ తెలిపారు. సంక్రాంతి పండుగకు ఆంధ్రకు వెళ్లే వాహనాలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలవకుండా చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. దేవేందర్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలో బస్టాండ్ ఏరియా తంగడపల్లి రోడ్డు వలిగొండ రోడ్డు వద్ద భారీ కేడ్లతో జాతీయ రహదారులను పోలీసులు మూసివేశారు. పట్టణ ప్రజలు తంగడపల్లి రోడ్డు నుంచి చిన్న కొండూరు వెళ్లాలంటే లక్కారం బ్రిడ్జి కింద నుంచి సర్వీస్ రోడ్డు గుండా చిన్న కొండూరు వెళ్లాల్సి వస్తుంది. బస్టాండు నుంచి నారాయణపురం పోవాలంటే వలిగొండ రోడ్డు నుంచి యు టర్న్ చేసుకొని వెళ్లాల్సి వస్తుంది. బస్సుల రాకపోకలు జాతీయ రహదారిపై నుంచి హైదరాబాద్‌కు ఇటు నల్లగొండకు వెళ్లిపోతున్నాయి.

16న వడాయిగూడెంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడాయిగూడెంలో దుర్గమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బబ్బూరి చిన్న సుమన్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి నీల అంజనేయులు గౌడ్ ఆధ్యక్షతన ఈ నెల16వ, తేదీన మంగళవారం ఉదయం 7.00 గంటలకు ముగ్గుల పోటీలను సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ముగ్గుల పోటీల్లో ప్రతి ఒక్క మహిళకురూ. 500 చీర, మొదటి బహుమతి 15 తులాల వెండి, రెండవ బహుమతి 10 తులాల వెండి, మూడవ బహుమతి 5 తులాల వెండి, బహుమతి 4,5,6 ముత్యాల హారం, బహుమతి : ,7, 8,9 మహిళా వాచ్‌లు, బహుమతి : 10,11,12 ప్రెషర్ కుక్కర్లను బహుమతులుగా అందజేయనున్నారు. లైనింగ్ దాత ?10,000 జక్కుల చంద్రయ్య యాదవ్, కళ్యామ్ కృష్ణ గౌడ్ డీజే దాత, ముగ్గుల పోటీలు అనంతరం బహుమతి ప్రధానోత్సవంకు ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథి ప్రముఖ యూట్యూబ్ డాన్సర్ జానులిరి, సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ చేతుల మీదుగా నిర్వహించనున్నారు. జాతీయ సమైక్యత, మన సంస్కృతి, సంప్రదాయం, గ్రామ అభివృద్ధి ప్రతిబింబించేలా ముగ్గుల పోటీలు ఉండాలనీ, బహుమతుల అనంతరం మిథిలానగర్‌లో జక్కుల చంద్రయ్య యాదవ్ ఇంటి వద్ద, సీతఊవో నోముల నర్సింహ్మ యాదవ్ ఆధ్వర్యంలో మిత్రులకు భోజనాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



ఇజ్రాయిల్ మరణహోమాన్ని వెంటనే విరమించాలని ప్రదర్శన

నవతెలంగాణ-నకిరేకల్

పాలస్తీనా లోని గాజా పై ఇజ్రాయేల్ మారణహోమాన్ని తక్షణమే విరమించాలని డిమాండ్ చేస్తూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఆక్కినేపల్లి వీరస్వామి, బాధ్యులు నంద్యాల హరిందర్, సులోచన, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ ఒంటెపాక నగేష్ మాట్లాడారు. గాజాలో జరుగుతున్న విధ్వంసాన్ని గత శతాబ్దపు అత్యంత వినాశకర యుద్ధంతో పోల్చవచ్చన్నారు. గాజాలో సగంమంది ఆకలితో అలమటిస్తున్నారని, అంటు వ్యాధులు ప్రబలాయని పేర్కొన్నారు. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని, 75 ఏళ్ల పాలస్తీనా దురాక్రమనకు ఇజ్రాయిల్ స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ బాధ్యులు యాకుబ్ అలీ, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఫహీమ్, విధుల, విశాల్, షేక్ లతీఫ్, మొహమ్మద్ బబ్లూ, మొహమ్మద్ ఖలీల్, అబ్దుల్ రషీద్, ముఫ్తీ, మౌలానాలు, మైనార్టీ యువకులు, సివిల్ సొసైటీ, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, ఉపాధ్యాయ సంఘాలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

రవాణా శాఖ మంత్రిని కలిసిన గౌడ సంఘం నాయకులు

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తన



నివాసంలో తెలంగాణ కల్లుగీత కార్మికుల సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి కల్లుగీత కార్మికునికి అండగా నేనుంటానని తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా తెలంగాణ కల్లుగీత కార్మికుల సమన్వయ సంఘాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలగోని బాలరాజ్‌గౌడ , కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, ఎలుకట్టి విజయకుమార్‌గౌడ్, మండల కమిటీ అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, జిల్లా కన్వీనర్ పెద్ద జంగయ్యగౌడ్, జిల్లా నాయకులు అనంతుల మల్లేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పెద్ద మల్లేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షుడు పందుల యాదయ్య గౌడ్, మండల కార్యదర్శి గండు శీను గౌడ్, కోశాధికారి అనంతుల చిన్న మల్లేష్ గౌడ్ పోలేపల్లి గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం, కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ ముద్దం కృష్ణయ్యగౌడ్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జెల్లా నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలతో మానసిక ప్రశాంతత'



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి అన్నారు. శనివారం కొండమల్లేపల్లి పట్టణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాదులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించే డివిజన్‌స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువకులందరూ కూడా క్రీడాపోటీల్లో పాల్గొనాలని, క్రీడలు ఆడడం వలన మానసిక ప్రశాంతతో పాటు స్నేహభావం పెంపొందుతుందన్నారు. శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ గంధంసురేష్, కొర్ర రామ్ సింగ్, లాలూనాయక్ ,మల్లేష్, మంగ్యానాయక్, ఏకుల సురేష్, కొర్ర నాగరాజు, ఖదీర్, సేవా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

- ప్రారంభించిన జిట్టా బాలకృష్ణారెడ్డి
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- క్రీడల్లో పోటీ పడ్డ యువకులు

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో జిట్ట రాధమ్మ జ్ఞాపకార్థం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాల కృష్ణారెడ్డి సహకారంతో సంక్రాంతి సంబరాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. సంస్కృతి కళారూపాల పోటీలు గ్రామీణ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. శుక్రవారం జిట్ట బాలకృష్ణారెడ్డి హోటల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు దిడ్డి బాలాజీలు జ్యోతిని వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. పోటీలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. నవతెలంగాణ బుక్ హౌస్ పుస్తకాల ప్రదర్శన, బైరి కెమికల్స్, మట్టి కుండలు తెలంగాణ వంటకాల స్టాల్స్, గ్రామీణ గుడిసె, ఎడ్ల బండి ప్రజలను ఆకట్టుకున్నాయి. వాటిని కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు జిట్టా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుండి నేటి వరకు తెలంగాణ సంస్కృతిని కాపాడటం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు గ్రామీణ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటి గ్రామీణ క్రీడలు, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చదరంగము,



పచ్చీస్, అష్ట చమ్మ, తదితర ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. హరిదాసు కీర్తనలు, గగ్గిరెద్దుల ఆటలు, చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు సంక్రాంతి సంబరాలకు వచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సామ మల్లారెడ్డి, ఎండి హమీద్, నాయకులు గోమారి సుధాకర్ రెడ్డి , దాసరి శ్రీనివాస్, అందే శంకర్, కుశంగల రాజు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతులు, సంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి ముగ్గుల పోటీలు

- యువ పారిశ్రామికవేత్త కుంభం కీర్తి

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు సంక్రాంతి ముగ్గుల పోటీలను యువ పారిశ్రామికవేత కుంభం కీర్తి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బహుమతులు ప్రదానం చేసి మాట్లాడుతూ ఆరు కాలం శ్రమించి రైతన్నలు పండించిన పంట ఇంటికి తీసుకువచ్చే పండుగ సంక్రాంతి పండుగను తెలిపారు. స్థానిక కౌన్సిలర్ పరిగెల రేణుకా ప్రదీప్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్తి, దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, యువజన కాంగ్రెస్ భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు రిటైర్డ్ ఎంఈఓ బండారు రవివర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగురుగుల రఘుబాబు పాల్గొన్నారు.

'సామాజిక సేవలో ఐఎంఏ ముందుండాలి'

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఐఎంఏ డాక్టర్స్ సామాజిక కార్యక్రమంలో ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టర్ హరి చందన సూచించారు. ఇటీవలే నూతనంగా నల్లగొండ జిల్లా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ను శనివారం జిల్లా కేంద్రంలో నీలగిరి ఐఎంఏ బృందం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్లగొండ నీలగిరి బ్రాంచ్ యొక్క స్థితిగతులు యూనియన్ ఎప్పుడు స్థాపించారు కూలంకషంగా బ్రాంచ్‌ని అడిగి తెలుసుకున్నారు. ఐఎంఏ డాక్టర్లపై, హాస్పిటల్స్‌పై, సిబ్బందిపై జరుగుతున్నటువంటి అమానుషమైన దాడులపట్ల కలెక్టర్‌కు డాక్టర్లు వివరించారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించి కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు, హాస్పిటల్‌కు నర్సింగ్ హోమ్స్‌కు వారి సిబ్బందికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అలాగే గవర్నమెంట్ పరంగా చేసే ప్రతి కార్యక్రమం కూడా తమ సహాయ సహకారాలు కావాలని కోరారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ రమేష్, కోశాధికారి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేశ్వరి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, మాజీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, సీనియర్ వైద్యుడు సలహాదారుడు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.



హామీలను అమలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంతగోని పెద్దలు అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 నవంబర్లో జరిగిన ఎన్నికల్లో గత ప్రభుత్వం అనుసరించిన నియంతృత్వ విధానాలకు వ్యతి రేకంగా మార్పు కోరుకొన్న ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఆలస్యం చేస్తుం దన్నారు. రైతాంగానికి ఇవ్వాల్సిన రైతు బంధు పథకం ఇప్పటికీ ఊసే లేదన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పి అమలులో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రజల నుండి తీసుకున్న దరఖాస్తులను వెంటనే అమలు చేసే విధంగా పనిచేయాలన్నారు. కార్మిక వర్గ సమస్యలను అన్నింటిని పరిష్కారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఎన్నికలలో 400 పైగా హామీలు ఇచ్చిన ప్రభుత్వం ఒకటో రెండో అమలు చేసి దానికే సంతృప్తి పడితే ప్రజల్లో అసంతృప్తి ఏర్పడుతుందన్నారు. పార్టీ అనుబంధ ప్రజా సంఘాల సభ్యత్వాలను వెంటనే చేర్పించాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కడతాల భిక్షం, సురివి కృష్ణ, జనిగల నరసింహ, రాచకొండ కృష్ణ, గంగాదేవి బిక్షపతి, సురివి కిరన్ రైతు సంఘం నాయకులు కేసిరెడ్డి యాదవ రెడ్డి, ఉప్పలపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

